


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 11 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08



# కౌన్సిలింగ్‌లో కిరికిరి

## మచిలీపట్నం మాయాబజార్ (పార్ట్ - 2)

### ◆ అనుమతి లేకుండానే ఎంట్రీ

### ◆ అధికారుల అజ్ఞానమా? సహకారమా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర స్థాయి లా కౌన్సిలింగ్ జాబితాలో అన్నమాచార్య యూనివర్సిటీకి చెందిన లా కాలేజీ పేరు ఎలా చేరిందన్న ప్రశ్న ఇప్పుడు విద్యావర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది.


సాధారణంగా లా కోర్సులు కౌన్సిలింగ్‌లోకి రావాలంటే అనుసరించాల్సిన స్పష్టమైన ప్రక్రియ ఉంటుంది. ముందుగాలా విద్యకు సంబంధించి జాతీయ స్థాయి నియంత్రణ సంస్థ (బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) అనుమతి ఉండాలి. ఆ తర్వాత మాత్రమే యూనివర్సిటీ అఫిలియేషన్ లేదా స్వతంత్ర హోదా ప్రకారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖకు వివరాలు పంపాలి. ఆ వివరాల ఆధారంగానే కౌన్సిలింగ్ సాఫ్ట్‌వేర్‌లో కాలేజీ పేరు నమోదు అవుతుంది. అయితే అన్నమాచార్య యూనివర్సిటీ విషయంలో ఈ ప్రక్రియ మొత్తం తలకిందులైనట్టు తెలుస్తోంది. లా విద్యకు అవసరమైన ముందస్తు అనుమతి లేకుండానే, కేవలం యూనివర్సిటీ అన్న పేరును ఉపయోగించి వివరాలు పంపినట్టు సమా చారం. కృష్ణ యూనివర్సిటీ అనుబంధమని బయట చెప్పు కుంటూ, కౌన్సిలింగ్‌కు మాత్రం ప్రైవేట్ యూనివర్సిటీగా దరఖాస్తు చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**తప్పుడు సమాచారం**

కౌన్సిలింగ్ రికార్డులను పరిశీలిస్తే అక్కడ ఎక్కడా కృష్ణ యూనివర్సిటీ పేరు స్పష్టంగా కనిపించడం లేదు. అన్నమాచార్య యూనివర్సిటీ అనే పేరుతోనే లా కోర్సు నమోదైంది. అంటే అఫిలియేషన్ వాదన కేవలం మాటల వరకే పరిమితమై, అధికారిక ప్రక్రియలో మాత్రం వాడుకోలేదన్న విషయం స్పష్టమవుతోంది. దీనిని బట్టి యూనివర్సిటీ యాజమాన్యం రెండు భిన్నకథలు చెప్పిందన్న ఆరోపణలు బలపడుతున్నాయి. ఇక్కడే అసలు కీలకమైన ప్రశ్న మొదలవుతోంది. లా విద్య అనుమతి ఉందా లేదా అని రాష్ట్ర స్థాయి కౌన్సిలింగ్ అధికారులు ఎందుకు తనిఖీ చేయలేదన్న సందేహం తలెత్తుతోంది. లా కోర్సుల విషయంలో ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉన్నా, సాధారణ డిగ్రీ కోర్సుల తరహాలోనే ఈ కాలేజీ వివరాలను అంగీకరించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**వివరాలు అస్పష్టం**

మరోవైపు యూనివర్సిటీ సమర్పించిన వివరాల్లో లా కాలేజీ స్థాపన సంవత్సరం, సీట్ల సంఖ్య, కోర్సు స్వభావం వంటి అంశాలు చాలా అస్పష్టంగా ఉన్నట్టు సమాచారం. అయినా కూడా ఆ వివరాలు ఎటువంటి అభ్యంతరం లేకుండా కౌన్సిలింగ్ జాబితాలోకి వెళ్లడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా, లేక .. మిగతా 5పేజీలో




| | | | |
|---|---|---|---|
| College Code: | AITSPU | College Name: | Annamacharya University |
| Co-Education: | COED | Minority Status: | NA |
| Region: | SVU | Type of College : | PU |
| Place of the College : | Rajampeta | Hostel Availability: | NA |
| District : | YSR KADAPA | Year of EST : | 2025 |
| Address of the College : | New Boyanpalli | | |

Courses Offered :

| SNo | Branch Code | Branch Name | Intake | Course Fee |
|---|---|---|---|---|
| 1 | LLB3YH | LLB-3YEARS (HONS) | 21 | 13500 |

వెబ్ కౌన్సిలింగ్‌లో అన్నమాచార్య యూనివర్సిటీ పేరు



| | | |
|---|---|---|
| Andhra Pradesh | Krishna University, Machilipatnam, Andhra Pradesh | V.D. Siddhartha Law College, Vijaya |
| Andhra Pradesh | Krishna University, Machilipatnam, Andhra Pradesh | V.D. Siddhartha Law College, Vijaya |
| Andhra Pradesh | Krishna University, Machilipatnam, Andhra Pradesh | D.S.R. Hindu Law College, Machilip |
| Andhra Pradesh | Krishna University, Machilipatnam, Andhra Pradesh | Annamcharya University, Annamay |
| Andhra Pradesh | VELLORE INSTITUTE OF TECHNOLOGY, INAVOLU, AMRAVATI -2014 | School of Law, Vellore Institute of Te |
| Andhra Pradesh | VELLORE INSTITUTE OF TECHNOLOGY, INAVOLU, AMRAVATI -2014 | School of Law, Vellore Institute of Te |
| Andhra Pradesh | VIKRAMA SIMHAPURI UNIVERSITY, NELLORE | V. R. Law College, Nellore |
| Andhra Pradesh | VIKRAMA SIMHAPURI UNIVERSITY, NELLORE | V. R. Law College, Nellore |
| Andhra Pradesh | YOGI VEMANA UNIVERSITY, KADAPA - 2010 | Sri P.Basi Reddy College of Law, Cu |
| Andhra Pradesh | YOGI VEMANA UNIVERSITY, KADAPA - 2010 | Sri P.Basi Reddy College of Law, Cu |
| Andhra Pradesh | YOGI VEMANA UNIVERSITY, KADAPA - 2010 | Smt. Basava Rama Tarakam Memor |
| Andhra Pradesh | YOGI VEMANA UNIVERSITY, KADAPA - 2010 | Smt. Basava Rama Tarakam Memor |
| Andhra Pradesh | VIGNAN INSTITUTE OF LAW (VIL), GUNTUR, A.P. | Vignan Institute of Law (VIL), Guntur, District, Andhra Pradesh |

అన్నమాచర్యకు యూనివర్సిటీ అఫిలియేషన్

### పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర

# గోల్డ్ చైన్ దొంగతనాల ముఠా...

**రెండు బంగారు గొలుసులు, ఇన్నోవా వాహనం స్వాధీనం**




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు మంగళసూత్ర చైన్ దొంగతనానికి సంబంధించి నమోదు అయిన కేసును ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసును అత్యంత చాలెంజ్‌గా తీసుకొని, త్వరితగతిన ఛేదించాలని కడప జిల్లా పోలీస్ అధికారి నచ్చికేతన్ విశ్వనాథ్, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి. భావనకి ఆదేశాలు జారీ చేయగా, ఆమె ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. నాగభూషణ్ఆధ్వర్యంలో, ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు బి. అరుణ్ రెడ్డి, కె.సి.రాజు, సిబ్బందిని పలు బృందాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఉదయం యర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని నంగనూరు పల్లె క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన నాగమణి అలియాస్ నాగమ్మ, వెంకటరమణ రేఖ, ..మిగతా 2పేజీలో

### నిరుపేద కుటుంబాలకు అండగా

# సీఎం సహాయ నిధి

**18 కుటుంబాలకు నేరుగా చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్, ఆరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి**



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని ప్రజలకు ఓ వరమని గత ప్రభుత్వంతో పోల్చుకుంటే బాధితుల కుటుంబాల వద్దకు వెల్లి చెక్కులు నేరుగా అందిస్తుంటే వారి కళ్ళల్లో ఆనందమే కనపడింది గత ప్రభుత్వం చేసిన విధానం బాధ్యత కుటుంబాలు గుర్తుచేసే పరిస్థితి వచ్చిందని. 2లో

### అంతర్జాతీయ స్థాయి

# క్రీడల్లో రాణించాలి




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో రాణిస్తేనే మన దేశానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా మహిళా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. ..మిగతా 2పేజీలో

### రోడ్డు ప్రమాదంలో..

# విద్యార్థిని దుర్మరణం



**తిమ్మాపురం క్రాస్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం**

**కుడికాలు తొడ వరకు విరిగి పక్కన పడిన సంఘటన**

**కేవిపల్లి, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగకు ఇంటికి రమ్మంటే శవమై వచ్చావా తల్లి బి బోరుణ వినిపిస్తున్న తండ్రి కారు ద్విచక్ర వాహనంను ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థిని కి కుడికాలు తొడ వరకు విరిగి పక్కన పడిగి దుర్మరణం చెందిన హృదయ విదారక ఘటన కె.వి పల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు సంబేపల్లి మండలం, రెడ్డివారి పల్లి పంచాయతీ నడిమి రాజు వారి పల్లి హరిజనవాడకు చెందిన ఇసుకపల్లి కృష్ణయ్య కుమార్తె శివరాణి (17) తిరుపతిలోని శ్రీ చైతన్య కళాశాలలో ..మిగతా 2పేజీలో

### ఐక్య పోరాటంతోనే జిల్లాను

# సాధించుకుందాం

**రాజకీయ పార్టీలకు జిల్లా సాధన జేఏసీ పిలుపు**

వార్త 3వ పేజీలో

### గ్రామాల అభివృద్దే

# ప్రభుత్వ ధ్యేయం

దువ్వూరు, మేజర్‌న్యూస్

వార్త 8వ పేజీలో

## ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపిన గ్రంథలయ చైర్మన్



పులివెందుల, మేజర్‌న్యూస్: కడప జిల్లా గ్రంథలయ చైర్మన్‌గా విద్యాధరి పాఠశాల అధినేత దాసరి భానుప్రకాష్ ఎన్నికకు విశేషంగా కృషి చేసిన శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని పులివెందుల విద్యాదరి పాఠశాల యాజమాన్యం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యారంగ అభివృద్ధికి గ్రంథలయాల పాత్ర కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గ్రంథలయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

శనివారం పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలోని క్రీడా మైదానంలో జాతీయ సైకిల్ పోలో ఛాంపియన్‌షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు ముఖ్యంగా మహిళా క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఇటువంటి పోటీలు ఎన్నో దోహద పడతాయన్నారు గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులను రావాల్సిన అవసరం ఉందన్నారు అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఢిల్లీ జమ్మూ కాశ్మీర్ ఉత్తర ప్రదేశ్ వెస్ట్ బెంగాల్ కర్ణాటక కేరళ తదితర రాష్ట్రాల నుంచి సుమారు 37 జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సైకిల్ పోలో ఇండియా సెక్రెటరీ దినేష్ ఇండియా టెక్నికల్ కమ్యూనిటీ చైర్మన్ చంద్ర రావు ఇండియా సెలక్షన్ కమిటీ చైర్మన్ నాయక్ కడప జిల్లా గ్రంథలయ చైర్మన్ భాను ప్రకాష్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆర్గనైజర్ రేవంత్ జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ విష్ణు మహేశ్వరమ్మ క్రీడాకారులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని కూటమి ప్రభుత్వం త్వరగా పూర్తి చెయ్యాలి

వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ డా. కళ్యాణ్ చక్రవర్తి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని కూటమి ప్రభుత్వం త్వరగా పూర్తి చెయ్యాలని వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కడపలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి రాయలసీమకు తాగునీటి ప్రాజెక్ట్ అభివృద్ధి చెయ్యాలి అంటే పోతిరెడ్డిపాడు వద్ద హెడ్ రెగ్యులటర్ సామర్థ్యం పెంచాలని చేసే కార్యక్రమంలో చంద్రబాబు అడ్డుకున్నారు. రాయలసీమలో కరువు పోగొట్టాలని గత జగన్ ప్రభుత్వం 2020లో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా రోజుకు 3 టీఎంసీల నీటిని రాయలసీమకు తీసుకొని వచ్చి సాగు నీటి ప్రాజెక్ట్ అభివృద్ధి చెయ్యడానికి శ్రీకారం చూట్టారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ పతకాన్ని నీరు కారుస్తుంది వెంటనే ఈ పతకాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు. అలాగే ఆరోగ్య హాస్పిటల్ల లో రాష్ట్రమంతా వున్న పెండింగ్ బకాయిల నిధులు విడుదల చెయ్యాలని కొత్తగా వచ్చిన ఆరోగ్య శ్రీ హాస్పిటల్ లో బిల్స్ రాక మూతపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టాకోకుండా బకాయిలు చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి డిస్ట్రిక్ట్ డాక్టర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్‌లో కిరికిరి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశపూర్వక మౌనమా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కౌన్సిలింగ్ జాబితాలో పేరు రావడం ద్వారా విద్యార్థుల్లో ఒక రకమైన భరోసా కలుగుతోంది. ప్రభుత్వం గుర్తించింది కాబట్టి చట్టబద్ధమేనన్న భావన వారికి ఏర్పడుతోంది. అదే నమ్మకాన్ని ఉపయోగించుకుని ప్రవేశాలు తీసు కుంటే, భవిష్యత్తులో ఆ కోర్సు చెల్లదని తేలితే నష్టపోయేది విద్యార్థులే. ఈ అంశాన్ని ముందే గుర్తించాల్సిన బాధ్యత కౌన్సిలింగ్ వ్యవస్థపైనే ఉంటుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో కౌన్సిలింగ్ ప్రక్రియను ఒక కవచంలా వాడుకున్నట్లు స్పష్టమవుతోంది. అనుమతి లేదన్న ప్రశ్న వస్తే కౌన్సిలింగ్ చూపిస్తు న్నారు. అఫిలియేషన్ అడిగితే కృష్ణ యూనివర్సిటీ పేరు చెబుతున్నారు. అధికారిక పత్రాలు అడిగితే మౌనం పాటిస్తున్నారు. ఈ మూడు దశల వ్యూహమే లా కాలేజీ పేరు కౌన్సిలింగ్‌లోకి వెళ్లడానికి కారణమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖలు ఈ నమోదు ప్రక్రియను పూర్తిగా తిరిగి పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయవర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. లా విద్య లాంటి వృత్తి కోర్సుల్లో ఇలా జారుడు బండలా అనుమతులు ఇస్తే, రేపు న్యాయవ్యవస్థనే బలహీనపరిచినట్లు అవుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

### అన్నమాచార్య యూనివర్సిటీనా... ఎక్కడుంది?



మీరు చెప్పేది వింటుంటే అసలు నాకేమీ అర్థం కావడం లేదు. అలా ఎలా వీలవు తుంది. అలా చెయ్యాలనుకున్నా చెయ్యలేము. ఎవరైనా వారి జిల్లాలో ఉన్న యూనివర్సిటీ నుంచే అఫిలియేషన్ తీసుకోవాలి. పక్క జిల్లాల నుంచి తీసుకోవడానికి కుదరదు. కావాలంటే మీరు యోగివేమన యూనివర్సిటీ వీసీ. గారితో మాట్లాడండి. ఆయన చాలా మంచి వారు. అన్నమాచార్య యూనివర్సిటీ అనేది ఒకటి ఉందని కూడా మాకు తెలీదు.ఆ యూనివర్సిటీ ఎవరిది?, వాళ్ల ఫోన్‌నెంబర్లు ఉంటే ఇవ్వండి, వాయించి పడేస్తాను. మేము మా(కృష్ణా) యూనివర్సిటీని చాలా ప్రిస్టేజ్‌గా నడుపుతున్నాం. వాళ్లు మా పేరును ఎలా వాడుకుం టారు? బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లిస్టులో మా అఫిలియేషన్ ఉన్నట్లు చూపడంపై ఉన్నత విద్యామండలికి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తాం.

– మండవ బసవేశ్వర్ రావు, రెక్టార్, కృష్ణా యూనివర్సిటీ

## వికలాంగుల కార్యాలయంలో ఘనంగా వైఎస్ అభిషేక్ రెడ్డి ప్రథమ వర్ధంతి



పులివెందుల, మేజర్‌న్యూస్: దివంగత యువప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ. దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో ఆయన సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ వైయస్ అభిషేక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన దివ్యాంగులు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా వైయస్ ప్రకాష్ రెడ్డి రచించిన అభిషేక్ రెడ్డి చరిత్ర పుస్తకాలను దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం వికలాంగులకు స్వీట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు గంగయ్య,జగదీష్, డేవిడ్, సాయి, రాజు, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర గోల్డ్ చైన్ దొంగతనాల ముఠా

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన రాచనేని అర్జున్ లను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు ప్రొద్దుటూరులో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు చైన్, నందలూరు బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ మెడలోని బంగారు చైన్ దొంగతనం చేసినట్లు స్వచ్ఛందంగా ఒప్పుకున్నారని రూరల్ సిఐ నాగభూషణ్ వివరించారు. నాగమ్మ బ్యాగ్ లిఫ్టింగ్ / మహిళల మెడలోని చైన్ కటింగ్‌లో నిపుణురాలని, ఇప్పటివరకు ఆమె పై తమిళనాడులో పలు దొంగతనాల కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వెంకటరమణ రేఖపే బత్తలపల్లి పోలీసు స్టేషనులో ఒక దొంగతనం కేసు పెండింగ్ లో ఉన్నదని, రాచనేని అర్జున్ నేరానికి ఉపయోగించిన ఇన్నోవా వాహనం డ్రైవర్ అని, ఇతనిపై బెంగళూరు సిటీ లోని అట్టిబెల్లె పోలీస్ స్టేషన్ ఒక కేసు పెండింగ్ లో ఉన్నదని తెలిపారు. మరో ఇరువురు ముద్దాయిలు పరారీలో వున్నారన్నారు. వీరి నుండి రెండు బంగారు చైన్లు (సుమారు 53 గ్రాములు), చైన్ కటింగ్‌కు ఉపయోగించిన స్టీల్ కత్తెర, ఏపీ 39 ఏక్యూ 6966 నెంబర్ గల, ఏపి ఇన్నోవా కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా స్వాధీనం చేసిన బంగారు చైన్లు సంబంధిత కేసులకు చెందిన దొంగసొత్తుగా గుర్తించబడ్డాయని వివరించారు.

### అధికారులు మరియు సిబ్బందికి ప్రశంస :

రద్దీగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని మహిళలపై జరుగుతున్న దొంగతనాల కేసులను జిల్లా పోలీస్ శాఖ అత్యంత సీరియస్‌గా తీసుకుంటోంది. ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఈ కేసును ఛేదించిన ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. నాగభూషణ్, యస్.ఐ లు బి. అరుణ్ రెడ్డి, కే.సి.రాజు మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవ దాసు, కానిస్టేబుల్స్ రఘు రామి రెడ్డి, సుధాకర్ రెడ్డి, సునీల్, చిన్న నాగన్న లను జిల్లా ఎస్పీ, ప్రొద్దుటూరు డిఎస్పీ అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది సంక్రాంతి సెలవులు రావడంతో సంక్రాంతి సెలవులకు ఇంటికి రావడం కోసం తిరుపతిలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న తన అన్న మల్లేశ్వర, శివరాణి ఇద్దరు ద్విచక్ర వాహనంలో తమ స్వగ్రామమైన దేవపట్ల సమీపంలోని రెడ్డివారి పల్లి గ్రామం నడిమి రాజు వారి పల్లికి వస్తూ ఉండగా శనివారం మధ్యాహ్నం సుమారు 2;30 గంటల ప్రాంతంలో కేవీ పల్లి మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి పై మహల్ రాజు పల్లి సమీపంలో కడప నుండి చిత్తూరుకు వెళుతున్న ఎస్ఆర్ పురం మండలంకు చెందిన ఓ కుటుంబం కారులో వస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది దీంతో ద్విచక్ర వాహనం వెనుక భాగంలో కూర్చుని ఉన్న శివరాణి కుడికాలు తొడ భాగం వరకు విరిగి రోడ్డుపై పడింది మల్లేశ్వర కు చేతులు స్వల్ప గాయాలయ్యాయి దీంతో సంఘటనా స్థలం నుండి స్థానికులు108 లో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో శివరాణి మృతి చెందింది. ఈ మేరకు కేవీ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వెంకట శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి

(మొదటి పేజీ తరువాయి)




బాధ్యత కుటుంబాల వారి ముఖ్యమంత్రి అందించిన చెక్కులను అందజేస్ వారి కళ్ళల్లో ఆనందం కనపడిందని. ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ కుమారుడు టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, అన్నారు. శనివారం, చిట్వేలి మండలంలోని పలు గ్రామపంచాయతీలో 18 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు చెక్కులు అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహిస్తున్న కూటమి పాలనలో ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వివిధ అనారోగ్య పరిస్థితుల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆ కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైల్వే కోడూరు నియోజకవర్గం సీఎం సహాయనిధి చెక్కులు అందించే దిశలో రెండవ స్థానాన్ని చేరుకునిందని గుర్తు చేశారు. ప్రజల పక్షన నిలబడి వారి కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే ఆయన ప్రజలను దృష్టిలో పెట్టుకొని సహాకారం అందిస్తున్నారని. ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపే కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వారు తెలియజేశారు. కష్టాలలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలన్నదే కూటమి లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఒక్కొ భరోసాగా నిలుస్తుందని. అవసరాలలో ఉన్నవారికి ప్రభుత్వం సహాయం చేరేలా ముందుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏదోటి రాజశేఖర్ నాయుడు, మాదాసు నరసింహ, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు రంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు యాదవ్, మద్దూరి మన్మధ, సురేంద్ర యాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, యానాది రాజు, కావేరి అవినాష్, పెద్దం గారి సాయి, డాక్టర్ మహేష్ రెడ్డి, ఎన్.ఆర్ లోక్నాథ్, తుమ్మ కొండ చిరంజీవి, ఆదినారాయణ, వెంకటరమణ యాదవ్, సురేష్, మహంకాళి నాగేంద్ర, పవన్ రాజు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక కాలమానిని ఆవిష్కరణ



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని స్థానిక డైట్ ప్రాంగణం నందు అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖాదికారి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని , సమాజంలోని మూఢ నమ్మకాలను రూపుమాపడులో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందనీయమన్నారు. అనంతరం డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక రూపొందించిన నూతన సంవత్సర సైన్స్ కాలమానినిలో పాలపుంత పుట్టుక, సౌరవ్యవస్థ, వాతావ రణం, నీరు, మహా సముద్రాల ఆవిర్భావం, వంటి విషయాలను రంగుల చిత్రాల ద్వారా విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తిని పెంపొందించేలా రూపొందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాష్ రెడ్డి, అన్నమయ్య జిల్లా జెవివి ప్రధాన కార్యదర్శి బాబాఫకృద్దీన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు ఆంజనేయులు, డైట్ అధ్యాపకులు శివభాస్కర్, వైసి రెడ్డప్పరెడ్డి, ఉపాధ్యాయులు అసదుల్లా బాషా, నాగరాజు, ఉపాధ్యాయసంఘ నాయకులు రవీంద్రనాధరెడ్డి, శివారెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు శ్రీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ యాగం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : న్యూ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ భువనేశ్వరి సమేత భుజంగేశ్వర స్వామి దేవస్థానం ఆస్థాన మండపంలో రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు శ్రీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమాన్ని రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు కాళప్పగారి రాము, కుప్పాల కిరణ్, అర్చక స్వాములు పవన్ స్వామి,యోగి స్వామి, మరియు మండల పదాధికారులు, మహిళా నాయకురాలు శ్రీమతి కుప్పాల జ్యోతి,రాష్ట్రియ స్వయం సేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, వివిధ క్షత్రాల ప్రతినిధులు పాల్గొని శ్రీ సోమనాథ్ ఆలయ విశిష్టతను గురించి ప్రసంగించారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో షేక్ ఫాతిమా బేగం జయంతి



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : బాల్యవివాహాలు,సతీసహగమనంపై తిరుగుబాటు చేసిన ఆధునికపు వీరనారీమణుల్లో సావిత్రిబాయి పూలే సమకాలీకుల్లో ఫాతిమా షేక్ ఒకరని,ఆమె 195వ జయంతిని పురస్కరించుకొని చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రెటరీ కవితా రాణి మరియు అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి సుబ్రహ్మణ్యం బాబుతోపాటు ముత్తు ఆంగ్ల మధ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది ఆమె చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు.షేక్ ఫాతిమా 1831లో జన్మించి 1952,1973లలో మహిళా సేవక్ మండల్ మరియు సత్యశోధక్ సమాజ్ లలో చాలా చురుగ్గా పాల్గొన్నారని మహిళల హక్కుల కోసం పోరాడారని,తన సోదరుడు షేక్ ఉస్మాన్ తో కలిసి తమ ఇంటిలోనే బాలికలకు ప్రత్యేక పాఠశాలను నిర్వహించి బాలికల కోసం బాల్య వివాహ నిర్మూలన కోసం ఎనలేని కృషి జరిపారు.అందుకే నేడు విద్యార్థిని,విద్యార్థులు అవగాహన కోసం ఎనిమిదవ తరగతిలో షేక్ ఫాతిమా జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేసి ఆమె చేసిన కృషిని,త్యాగాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో ముత్తు ఆంగ్లమాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు,ఆనంద వృద్ధాశ్రమం సిబ్బంది,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశం కువైట్ లో పెద్దఎత్తున టీడీపీ పార్టీలోకి చేరికలు



సుండుపల్లి మేజర్ న్యూస్ : కువైట్ సిటీ (షామియా)ప్రాంతంలో టీడీపీ యువ నాయకులు పఠాన్ ఖాన్ భాయ్ ఆధ్వర్యంలో, టీడీపీ ఎన్నారై నాయకుల కార్యకర్తల సౌజన్యంతో పార్టీ లోకి చేరికలను ఆహ్వానించారు. టీడీపీ యువ నాయకులు ఖాన్ భాయ్ , కొల్లి ఆంజనేయులు నాయుడు,టీడీపీ పాలాయెకిరి కువైట్ అధ్యక్షుడు కొండా మ్రరి శ్రీహరి నాయుడు,జిలాన్ భాషా,పెద్దనాగూర్ గార్ల సమక్షంలో అన్నమయ్య మరియు ఉమ్మడి కడప జిల్లా నుండి మహబూబ్ బాషా,రెడ్డిబాషా,ఇలియాస్ భాషా ,రమేష్ తదితరులు దాదాపుగా 15మంది కార్యకర్తలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ పార్టీలోకి కండువాలు వేసి ఆహ్వానించారు తదనంతరం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు కొత్తగ టీడీపీ పార్టీ లో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి చరవాణిలో మాట్లాడుతూ మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా పార్టీతో పాటు నేను కూడా మీకు మద్దతుగా ఉంటానని భరోసా ఇచ్చారు విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు దేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న టీడీపీ ఎన్నారై నాయకుల కార్యకర్తల సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, గల్ఫ్ దేశాల్లోనూ టీడీపీని బలమైన శక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సుగవాసి యువసేన అధ్యక్షులు శ్రీ కంచన రెడ్డి శేఖర్ (NRI టీడీపీ)వంటి నాయకుల కృషితో కువైట్‌లో పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందనిప్రశంసించారు. తదనంతరం టీడీపీ యువ నాయకులు ఖాన్ భాయ్ ఈ కార్యక్రమానికి వచ్చిన కొంతమంది మహిళలకు చీరలు పంపిణీ తో పాటుగా వారికిప్రత్యేకంగా విందు భోజనం ఏర్పాటు చేశారు.

## ఐక్య పోరాటంతో జిల్లాను సాధించుకుందాం

### రాజకీయ పార్టీలకు జిల్లా సాధన జేఏసీ పిలుపు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి చుట్టుపక్కల ఉన్న 14 మండలాల ప్రజలు ప్రజా సంఘాలు విద్యార్థులు ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ పార్టీలు కలిసి ఐక్య పోరాటం చేసి రాయచోటి కేంద్రంగా ప్రత్యేక జిల్లాను సాధించుకుందామని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది టి.ఈశ్వర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం రాయచోటి అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద రాయచోటి జిల్లా సాధన జేఏసీ నాయకులు సమావేశం అయ్యారు . జేఏసీ సమావేశాన్ని ఉద్దేశించి ఈశ్వర్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రజలు ప్రజా సంఘాలతో పాటు, టిడిపి జనసేన వైసిపి బిజెపి కాంగ్రెస్ సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ తదితర రాజకీయ పార్టీల నాయకులు రాజకీయాలకతీతంగా జేఏసీ లో పాల్గొని 14 మండలాల కు కేంద్రంగా ఉన్న రాయచోటిని ప్రత్యేక జిల్లా సాధించడానికి ఐక్య పోరాటంలోనికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మూడు ముక్కలు అయిన తర్వాత రాయచోటి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైన నేపథ్యంలో ప్రత్యేక జిల్లా సాధన తప్ప మరో మార్గం లేదని జిల్లా కేంద్రం అయితేనే రాయచోటికి న్యాయం జరిగినట్లు అవుతుందని ఆయన అన్నారు. రాయచోటి చుట్టూ ఉన్న 14 మండలాలలోని ప్రతి మనిషి రాజకీయాలకు అతీతంగా జేఏసీ తీసుకున్న డిమాండ్ ను ముందుకు తీసుకెళ్లకపోతే భావి తరాలు మనల్ని మనల్ని క్షమించవని ఆయన అన్నారు.

#### జేఏసీ అధ్యక్షులుగా ఈశ్వర్ ఎన్నిక

రాయచోటి ప్రత్యేక జిల్లా సాధన కోసం శనివారం ఏర్పడిన జేఏసీ అధ్యక్షులుగా భారత న్యాయ వాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ ను ఏకగ్రీవ ఎన్నుకు న్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు గౌరవా ధ్యక్షులుగా రిటైర్డ్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెడ్డి కుమార్ ఉపాధ్యక్షులుగా ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు, న్యాయవాది ఆనంద్ కుమార్ , రజక సంఘం రమేష్ బాబు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ విశ్వనాథ్, జనసేన రామ శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ శంకర్ నాయక్, బహుజన టీచర్స్ నాయకులు పల్లం రామచంద్ర, హెచ్ఎంటీవీ రమేష్, బి టి ఏ హరిబాబు కార్యదర్శులుగా విద్యావంతుల వేదిక నాయకుడు జీవానందం బీవీ రమణ, టిడిపి నాయకులు వీరబల్లి జయరాం శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు చెన్నకృష్ణ రజక సంఘం శ్రీనివాసులు, న్యాయవాది మల్లికార్జున విద్యావంతుల వేదిక రామకృష్ణ జనసేన వినయ తుల్లా ప్రదీప్ ఎంఆర్పీఎస్

కార్యవర్గ సభ్యులుగా బహుజన రక్షణ సమితి నాగార్జున ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు ధర్బార్ జనసేన రెడ్డి ప్రసాద్ నాయుడు చిన్నారి జయరామ్ చిన్నారు జయరాం బుల్లెట్ విజయ్ బుల్లెటి విజయ్ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ రాపూర్ ఆంజనేయులు రవి నాగయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

## ఆదిత్యలో ఒరాకిల్ ఫ్యూజన్ అంశంపై సాంకేతిక సదస్సు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల,(యూజీసీ ఆటానమస్) మదనపల్లె కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో శనివారం ఒరాకిల్ ఫ్యూజన్ యాప్‌ల యొక్క రియల్ టైమ్ అమలు అనే అంశంపై సాంకేతిక ఉపన్యాసం – 2026 నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ప్యాకేజ్డ్ యాప్ అభివృద్ధి మేనేజర్‌గా పనిచేస్తున్న టి.ఆనందకృష్ణ హాజరై ఒరాకిల్ క్లౌడ్,సాస్ ఆధారిత అనువర్తనాలు మరియు వాటి పరిశ్రమలలో వినియోగంపై విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు.రియల్ టైమ్ ప్రాజెక్టుల ద్వారా ఒరాకిల్ ఫ్యూజన్ యాప్‌ల అమలులో ఎదురయ్యే సవాళ్లు,అవకాశాలను స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు ఆర్.రామ్మోహన్ రెడ్డి,ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అకడమిక్ డీన్ డాక్టర్ వి.వి.ఎన్ భాస్కర్,డీన్ – ఐక్యూఏసీ డాక్టర్ ఎన్.మునిరత్నం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ ఎం.రోషిణి, కో– ఆర్డినేటర్ జి.వేణు బాబు మరియు సీఎస్ఈ (ఎఐ) అధ్యాపక బృందం సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సాంకేతిక ఉపన్యాసం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన జ్ఞానం లభించిందని,ఇది వారి భవిష్యత్ వృత్తి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని కన్వీనర్ అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని,ప్రశ్నోత్తరాల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## వైకాపా లీగల్ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా తుర్లు ఆనంద్ యాదవ్

### - శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, ప్రముఖులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన తుర్లు ఆనంద్ యాదవ్ నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా శనివారం పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏపీ యాదవ సంఘం అధ్యక్షులుగా యాదవుల సంక్షమం,అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీల శ్రేయస్సుకై తనదైన పాత్ర పోషిస్తున్నారన్నారు.న్యాయవాదిగా గత 21 సంవత్సరాలుగా కక్షదారులకు సత్వర న్యాయం అందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా ఎదుగుతున్న తుర్లు ఆనంద యాదవ్ సమర్థతను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి లీగల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం తుర్లు ఆనంద యాదవ్ మాట్లాడుతూ సమాజంలో సామాన్యులకు మేలు చేకూర్చాలన్నదే తన సంకల్పమన్నారు.న్యాయవాది వృత్తిలోనూ సామాన్య కక్షదారుల పక్షన నిలబడి వారికి అండగా నిలిచామన్నారు.ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించడానికే రాజకీయాల్లోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు.బడుగు,బలహీన వర్గాలకి వైఎస్ఆర్సిపి పెద్దపీట వేస్తోందని,తనను లీగల్ సెల్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు.తనకు ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,2029లో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.


## పేదల పాలిట సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్



పులివెందుల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో పేదవాడి ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గ ఇన్-చార్జ్ బీటెక్ రవి ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పులివెందుల టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. మొత్తం 54 మంది బాధితులకు రూ. 16,76,482 విలువైన చెక్కులను అందజేస్తూ ఆమె మాట్లాడారు. "కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో మన ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. బీటెక్ రవి ప్రతి అర్జీని వ్యక్తిగతంగా పర్యవేక్షించి, త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా చూస్తున్నారు" అని కొనియాడారు. ఈ భారీ ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకరించిన బీటెక్ రవి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా నేటి దినపత్రిక సూర్య

### సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో - నిహార్ స్కిల్ ఎం.డి ఇంతియాజ్




కడప, మేజర్‌న్యూస్ : నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో రూపొందించిన సూర్య క్యాలెండర్‌ను నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎం.డి సి.ఎస్. ఇంతియాజ్ అహ్మద్, నేటి దినపత్రిక సూర్య కడప స్టాఫ్ రిపోర్టర్ రాఘవతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు ఎన్. సుబ్బారామిరెడ్డి, అలీ హమ్జా షేక్‌లు హాజరయ్యారు, ఈ సందర్భంగా నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎం.డి సి.ఎస్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో రూపొందించిన ఈ క్యాలెండర్ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక బలమైన వారధిగా నిలవాలన్నారు, ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అవసరమైన సమాచారం, అవగాహన కల్పించే అంశాలను సమగ్రంగా అందించేలా పత్రిక ఉండటం అభినందనీయమన్నారు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్య, నైపుణ్యాభివృద్ధి, సామాజిక స్పృహకు సంబంధించిన అంశాలతో ఈ క్యాలెండర్ రూపొందించబడిందని, అన్ని వరాల ప్రజలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు, అనంతరం నేటి దినపత్రిక సూర్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు..

## లయోలాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వనా, ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాదర్ ఫిలోమినాన్ రాజు హాజరై విద్యార్థులతో భాగమై సంబరాలు జరిపారు. భోగి మంటలు వేసి, కలశాల ఆవరణం మొత్తం గొబ్బిళ్ళ తో, తోరణాలతో కళాశాలను ముస్తాబు చేసి, జానపద గేయాలతో , ఆట చిందులతో సంప్రదాయాన్ని గుర్తు చేసుకున్నారు. యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది , విద్యార్థులు అందరూ కూడా ఐక్యంగా సంబరాలు జరిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జీ శివ , అధ్యాపక, అధ్యకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

### ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు



**బద్వేల్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం సంక్రాంతి కానుకగా వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ఎన్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు . నేడు బద్వేల్ పట్టణంలో జరిగిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పిఆర్‌సి గడువు ముగిసి ఇప్పటికే రెండు సంవత్సరాల ఆరు నెలల కాలం పూర్తి అయ్యి నందున, జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి అమలు చేయవలసి ఉన్నందున, ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, సంక్రాంతి కానుకగా వెంటనే పిఆర్‌సి కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల హామీతో పాటు ఇటీవల ఉద్యోగ సంఘాలకు గౌరవ ముఖ్యమంత్రి పిఆర్సి, మధ్యంతర భృతిపై స్పష్టమైన హామీ ఇచ్చినందున, హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరంలో మిగిలిన నాలుగు ఐచ్చిక సెలవులు వ్యక్తిగతంగా కాకుండా గతంలో లాగా పాఠశాల మొత్తానికి ఇచ్చే విధంగా అధికారులు పునరాలోచించాలని, సిఆర్‌ఎంటిలు వారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణ దిశగా వెళుతున్నందున ప్రభుత్వం వెంటనే వారి ప్రధాన డిమాండ్ లైన మినిమం టైం స్కేల్ అమలుచేసి మిగిలిన వారి న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హతను రద్దు చేయాలని, బదిలీల చట్టం అనుసరించి పదోన్నతులకు , బదిలీలకు షెడ్యూల్ విడుదల చేయాలని, పంచాయితీరాజ్ శాఖ లాగా విద్యా శాఖలో కూడా ప్రత్యేక క్యాడర్‌లను సృష్టించడం లేదా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారానైనా కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా విద్యాశాఖలో ఉన్న అన్ని క్యాడర్లకు పదోన్నతులు ఈ విద్యా సంవత్సరంలో జరిగేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వైఎన్‌టిఏ వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు ఎబి. రామకృష్ణమ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ మానుగుంట రవిశంకర్, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు బచ్చల శ్రీనివాసులు మరియు ఎన్‌టిఏ నాయకులు రామకృష్ణ, సింగం ఓబులేసు, ఆనంద్, ప్రభాకర్, ఐఈఆర్‌టి వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు, కృష్ణయ్య, రమేష్, , సివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ రన్నర్స్‌కు నగదు ప్రోత్సాహకం



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో రన్నర్స్‌గా నిలిచిన పెండ్లిమర్రి కేజీబీవీ విద్యార్థినులు,వ్యాయామ ఉపాధ్యాయురాలికి ఎస్టియు జిల్లా కౌన్సిలర్ వి.వినోద్ కుమార్ నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జాతీయ స్థాయి కబడ్డీ అండర్-19 పోటీల యందు పాల్గొని రన్నర్స్ గా నిలిచిన విద్యార్థినులు హేమశ్రీ, కల్యాణి,షఫియా,మంజుల,శృతి, మహేశ్వరి, సుమాంజలి,నిహారిక, కీర్తి, శిరీష, అమరావతి, కీర్తనలు మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.వాణిలను అభినందిస్తూ నగదు ప్రోత్సాహకం అందజేయడం జరిగిందన్నారు. చదువుతోపాటు క్రీడలలో, వివిధ పోటీలలోనూ కళా రంగంలోనూ రాణించినప్పుడే సమాజం ముందంజలో పయనిస్తుందన్నారు. జాతీయస్థాయిలో కలసపాడు మండలానికి,కేజీబీవీలకు ఒక మంచి గుర్తింపు తెచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలను మిగిలిన విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు . వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థినులు కూడా చదువులోనూ, క్రీడలలోనూ రాణించాలన్నారు. కేజీబీవీలలో చదివే అనాథ,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యాపరంగానూ, క్రీడలలోనూ తీర్చిదిద్దుతున్న స్పెషలాఫీసర్ మరియు ఉపాధ్యాయినులకు అభినందనలు తెలిపారు.పిఈటికి 5వేల రూపాయలు,విద్యార్థినులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రెడ్డి జ్యోతి, ఎస్టియు మండలశాఖ అధ్యక్షుడు ఎస్.వి.సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.శివారెడ్డి, జి.రమణారెడ్డి, మూల రామకృష్ణారెడ్డి,సీఆర్టీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మాతృత్వ సురక్షత అభియాన్ కార్యక్రమం

### డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎం ఎస్ ఎం ఎ ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో 18 మందికి గర్భవతులకు హిమోగ్లోబిన్, బిపి షుగర్, హెచ్ఐవి యూరిన్ టెస్ట్ , అల్ట్రా సౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలు చేసి వారికి తగిన మందు అందజేసి మంచి పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని గర్భవతి 12 వారల లోపు నమోదు చేయగానే మా ఆరోగ్య కార్యకర్త టీ.డి టీకా వేస్తారని ఎంసి పి కార్డు ఇచ్చి 180 ఐరన్ మాత్ర లు ఇస్తారని వారు తెలిపారు. అసాధారణ (హైరిస్క్) గర్భ వతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అపుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వ ఆసుపత్రికి కాన్పుకు 108 ఉపయోగించు కోవాలి, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే ప్రధాన మంత్రి మాతృ వందన యోజన మొదటి కాన్పుకు 5 వేలు, రెండో కాన్పుకు ఆడపిల్ల పుడితే 6 వేలు ప్రభుత్వం నగదుగా ఇస్తారని తిరిగి ఇంటికి 102 వాహనంలో ఉచితంగా పంపిస్తారని బిడ్డలకు అన్ని టీకాలు ఇస్తారని వైద్యాధికారి డా. కంభంపాటి సాయి తేజ తెలిపారు. ఈ కార్య క్రమంలో డా కల్లూరి అఖిల గైనకాలజిస్ట్ రామ్మోహన్ రెడ్డి హాస్పిటల్,సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఎమ్ ఎల్ హెచ్ పి శ్రీవాణి, ఏఎన్ఎంజ్యోతి ఆశలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీరాముల పేట ఉపాధ్యాయ సేవా కేంద్రంలో శనివారం అంతర్జాతీయ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ 1975వ సంవత్సరం జనవరి 10వ తేదీన మహారాష్ట్రలోని నాగపూర్ లో మొదటి ప్రపంచ హిందీ సదస్సు జరిగిందని, ఈ సదస్సుకు గుర్తుగా జనవరి 10వ తేదీని అంతర్జాతీయ హిందీ దినోత్సవం గా నిర్ణయించారని వివరించారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఈ దినోత్సవాన్ని 2006 నుండి జరుపుతుందని, హిందీ భాష ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో ఒకటన్నారు. భారతదేశంతో పాటు నేపాల్, ఫిజీ, మారిషష్, సురినామ్, ట్రినిడాడ్ అండ్ టొబాగో వంటి దేశాలలో హిందీ భాషకు విశేష ఆదరణ ఉందని తెలిపారు. భారతీయ సంస్కృతి సాహిత్యం సినిమాలు సంగీతం ద్వారా హిందీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి. డి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ హిందీ దినోత్సవం హిందీ భాషను కేవలం భారతదేశానికి పరిమితం కాకుండా, ప్రపంచ భాషగా నిలబెట్టే నిలబెట్టే ప్రయత్నం ప్రతీక అని వివరించారు. అంతర్జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు హిందీలో కవితా పఠనం, సాహిత్య చర్చలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారని హిందీ ఉపాధ్యాయులు వారాధి మధు అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ లెక్చరర్‌గా పనిచేస్తూ 2025 డిఎస్‌సిలో నాలుగు ఉద్యోగాలు సాధించిన జి.జ్యోతిని ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మరియు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, షేక్ షా, ఒంటెద్దు సుధాకర్ రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు సురేష్, సుశీల, జింకా శేఖర్, అల్తాఫ్, చాంద్‌భాషతో పాటుగా పలువురు హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
ఆదివారం
11 జనవరి 2026

## నారాయణ పాఠశాలలో వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం మందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీఎం కొండ రావు మరియు ఏజీఎం ఫణి కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిజిఎం కొండల రావు మాట్లాడుతూ మన సాంప్రదాయ పండుగలు పిల్లలో,సంస్కృతి,క్రమశిక్షణ ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు.అనంతరం ఏజీఎం మాట్లాడుతూ పండుగలను విద్యలో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులలో మానసిక నైతిక విలువలను పెంపొందించవచ్చునని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే అలంకరణలు మొక్కల్లో ప్రదర్శనలు సాంప్రదాయ పాటలు నృత్యాలు నిర్వహించి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఆర్.ఐ ఆంజనేయులు,ఏఓ ఆంజనేయులు,వీపీలు జయచంద్ర,రూబీ,నాగమణి,రోజా,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్స్ వర్శిటీలో ముగిసిన ఎథికల్ హ్యాకింగ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**- హాజరైన ఫ్రీలాన్స్ సైబర్ సెక్యూరిటీ కన్సల్టెంట్ కుప్పం జోహారి**



కురబలకోట,మేజర్న్యూస్ : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మదనపల్లె నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు అధునాతన సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని వారం రోజులపాటు నిర్వహించారు.శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి పట్టణానికి చెందిన మిట్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మరియు ఫ్రీలాన్స్ సైబర్ సెక్యూరిటీ కన్సల్టెంట్ కుప్పం జోహారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డిజిటల్ పరివర్తన ఆధిపత్యంలో సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని,ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా ఉల్లంఘనల నుండి పెద్ద ఎత్తున కార్పొరేట్ దాడుల వరకు,సైబర్ బెదిరింపులు వ్యక్తులు,వ్యాపారాలు మరియు ప్రభుత్వాలకు ఒకేలాగా మారాయన్నారు.ఈ బెదిరింపుల యొక్క చిక్కులను గ్రహించడానికి,లైవ్ హ్యాకింగ్ ఇన్ యాక్షన్ కి సాక్ష్యమివ్వడం కంటే మెరుగైన మార్గం లేదన్నారు.సైబర్ బెదిరింపులు సిస్టమ్‌లు,నెట్‌వర్క్‌లు మరియు అప్లికేషన్‌లలోని బలహీనతలును ఉపయోగించుకునే అనేక రకాల హానికరమైన కార్యకలాపాలను కలిగి ఉంటాయని,ఈ బెదిరింపులు తరచుగా సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడం,కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం మొదలైనవి లక్ష్యంగా ఉంటాయన్నారు.ఫిషింగ్ దాడులు,మాల్వేర్,వైరస్‌లు మరియు మ్యాన్-ఇన్-ది-మిడిల్ అటాక్స్ వంటి వాటిని బర్ఫ్ సూట్ టూల్ మరియు ట్రైహ్యాక్ మీ ఫ్లాట్ ఫామ్ వంటి సాధనాలను ఉపయోగించి సైబర్ మరియు హ్యాకింగ్ దాడులను ఎలా ఎదుర్కోవాలో యూనివర్సిటీ నందు శిక్షణా తరగతులను నిర్వహించి,వీటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు.పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను మరియు నగదు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ కె.దినేష్,కో.ఆర్డినేటర్స్ ఎన్.జున్నుబాబు,ఎన్.సాయి కిరణ్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**- ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్గాని సోమశేఖర్ పిలుపు**




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద నేటి యువతరానికి ఆదర్శమని,వారి యొక్క ఆశయాలను మరియు ఆలోచనలను నేటి యువత ఆచరించాలని ఏబీవీపీ నిర్వహించిన 163వ జయంతి ఉత్సవాలలో ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్గాని సోమశేఖర్ పిలుపునిచ్చారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తిరుపతి నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా యువ జాగృతి జాతీయ పునర్నిర్మాణంలో విద్యార్థుల పాత్ర పేరుతో శనివారం శ్రీ చైతన్య కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.స్వామి వివేకానంద జీవితం,ఆచరించిన విలువలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,సేవాభావాన్ని పెంపొందిస్తుందని,విలువల కూడిన విద్య ద్వారానే ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు.దేశానికి సేవ చేయాలంటే పెద్ద పదవులు అవసరం లేదని,సరైన ఆలోచన,ధైర్యం,బాధ్యత ఉంటే ప్రతి యువకుడూ దేశ నిర్మాణంలో భాగస్వామి కావచ్చని పేర్కొన్నారు.నేటి యువత రేపటి నాయకులు మాత్రమే కాకుండా ఈ రోజే దేశాన్ని మార్చేశక్తి అని స్పష్టం చేశారు.టెక్నాలజీ,ఉపాధి,పర్యావరణం,ఆరోగ్యం వంటి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారం వినూత్న ఆలోచనల ద్వారానే సాధ్యమని తెలిపారు.వినూత్నత అనేది కేవలం స్టార్టప్‌లు లేదా యాప్‌లకే పరిమితం కాదని,సమాజ సమస్యను గుర్తించి బాధ్యతతో పరిష్కారం కనుగొనడమే నిజమైన వినూత్నత అన్నారు.నైతికత,దేశభక్తి కలిసిన వినూత్నతే జాతి నిర్మాణానికి బలమని పేర్కొన్నారు.ఆవిధంగా స్వామి వివేకానంద కలలను సాకారం చేసే దిశగా వికాసిత్ భరత్ 2047 వైపు మన పయనం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేంద్రబాబు,నగర కార్యదర్శి రేష్మ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మపతి,కళాశాల ప్రిన్సిపాల్ మల్లిక,రాజేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## దుద్యాలబసిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు : వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి



సంబేపల్లి మేజర్ న్యూస్ : దుద్యాల గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకుడు యర్రపు రెడ్డి బసిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు అన్నారు. సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం పొట్రెడ్డిగారి పల్లెలో శనివారం నిర్వహించిన బసిరెడ్డి దశదిన కర్మకాండ కార్యక్రమంలో వారు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బసిరెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధికి బసిరెడ్డి చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని , పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి, స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, అఖిల భారత పంచాయతీ రాజ్ కార్యదర్శి చిదంబర్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్శి గొర్ల ఉపేంద్రా రెడ్డి , మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,గొర్ల రమేష్ రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనంద రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వీరబల్లె ఎంపిపి రాజేంద్ర నాథ రెడ్డి, మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి లు మీసాల ఆంజనేయులు, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, నాయకులు వివి ప్రతాప్ రెడ్డి,అన్నారెడ్డి, మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకట్రామిరెడ్డి , మాజీ డిసిసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, చింతల జనార్దన్ రెడ్డి, రెడ్డికుమార్ రెడ్డి, పిచ్చిరెడ్డి,నాగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి లతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బిజెపి సీనియర్ నేత చల్లపల్లె జన్మదిన వేడుకలు




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో శనివారం పార్టీ నాయకులు,అభిమానుల సమక్షంలో అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా పూలమాలలు,శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.బిజెపి నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,అజ్మతుల్లా ఖాన్,బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజు,మఠం కిరణ్ కుమార్,కోసూరి భవాని,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతులు గజమాలతో సన్మానించి ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీలో సామాన్య కుటుంబం నుండి జాతీయస్థాయి నేతగా ఎదగడం సాధారణ విషయం కాదన్నారు.రాజకీయాలలో నిస్వార్థమైన నాయకులు చాలా అరుదని,ఆ కోవలోకి నరసింహారెడ్డి వస్తారని కొనియాడారు.భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా సుదీర్ఘమైన సేవలు అందిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.తంబళ్లపల్లి,మదనపల్లి నియోజకవర్గాల బిజెపి కార్యకర్తలకు ఆయన అన్నివేళలా అండగా ఉంటున్నారన్నారని ప్రశంసించారు.పార్టీ అభ్యున్నతి,కార్యకర్తల సంక్షమానికి నిర్విరామ కృషి చేస్తున్న చల్లపల్లి నరసింహారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు.అనంతరం జిల్లా సర్వజన బోధన ఆసుపత్రిలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ లోనే గ్రామాల పరిశుభ్రత



పులివెందుల మేజర్ న్యూస్: స్వచ్ఛభారత్ అనేది మహాత్మా గాంధీ కలలు కన్నా పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించే లక్ష్యంతో 2014లో ప్రారంభించిన జాతీయస్థాయి ఉద్యమం ప్రతి ఒక గ్రామంలో పరిశుభ్రంగా ఉండాలని ఎర్రబల్లె పంచాయితీ కొత్తపల్లి మల్లికార్జునపురం పంచాయతీ కణంపల్లి పంచాయతీలలో పరిశుభ్రంగా ఉండాలని బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీలకు ముఖ్య ఉద్దేశాలకు మరుగుదొడ్ల నిర్మాణం ప్రతి ఇంటి కి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మలవిసర్జనను అంతం చేయడం. ప్రజల్లో అవగాహన పరిశుభ్ర పారిశుద్ధ్యం ప్రాముఖ్యతపై ప్రజల ఆలోచనలను ప్రవర్తనను మార్చడం. వ్యర్థాల నిర్వహణ చెత్తను వేరు చేయడం సరైన పద్ధతిలో పారవేయడం రీసైక్లింగ్ చేయడం . ప్రజా ప్రదేశాల్లో పరిశుభ్రత వీధులు పార్కులు, పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటించడం. పాఠశాలలో పారిశుధ్యం పాఠశాలలు కళాశాలలు వంటి సంస్థలలో పరిశుభ్రమైన మరుగుదొడ్లను నిర్మించడం. ప్రారంభించిన వారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి మహాత్మా గాంధీ కలలను సహకారం చేయడం ఇది కేవలం కూటమి ప్రభుత్వ లక్ష్యశీ అని అన్నారు

## ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా 'సూర్య' దినపత్రిక -- ఏటూరు రామచంద్రారెడ్డి



సి.కే.దిన్నె మేజర్‌న్యూస్ : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక నిబద్ధతతో పనిచేస్తోందని బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీడీపీ నాయకులు ఏటూరు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం తన నివాసంలో సూర్య దినపత్రిక--2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను విలేకరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏటూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ సూర్య దినపత్రిక ప్రజలకు మరింత చేరువవుతోందని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలను ప్రచురిస్తూ, ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తోందని సూర్య దినపత్రికను ఆయన ప్రశంసించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే దినపత్రికగా సూర్య ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందన్నారు. భవిష్యత్తులో సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు, పాత్రికేయులకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య సి.కే.దిన్నె విలేకరి వెంకట సుబ్బయ్య, సూర్య విలేకరులు సురేష్ బాబు, నరసింహ పాల్గొన్నారు.

## ఐక్యత పెంపుదలకు పండుగలు దోహదం

### - కరస్పాండెంట్ మహాదేవరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: పండుగలు మనుషుల మధ్య ఐక్యత పెంపొందించి, పరస్పర సోదరభావాన్ని కలిగిస్తాయని, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో దోహద పడుతాయని స్థానిక తేజ స్కూల్ కరస్పాండెంట్ మహాదేవరెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు చేపట్టారు. పాఠశాల ఆవరణంలో భోగిమంట, భోగిపళ్ళు, గాలిపటాలను ఎగురవేశారు. అలాగే విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అంతేకాకుండా కోలాటం, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరింత ఆహ్లాదకరమైన ఆకర్షణగా నిలిచాయి. పండుగలు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకని, కుటుంబ సభ్యుల మధ్య ఎంతో వైభవంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కరస్పాండెంట్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఆర్డీవో చంద్రమోహన్



**కలసపాడు మేజర్ న్యూస్** : మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో శనివారంమనభూమి మన హక్కు కార్యక్రమం బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు రైతులు భూముల విషయంలో ఎటువంటి సమస్య లేకుండా రీ సర్వే జరిపి నూతన పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు అనంతరం పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురవాణి ఆర్ఐ సింధుజ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : స్థానిక కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలను ఏర్పాటు చేశారు. కందుల విద్యా సంస్థల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ పండుగ సంప్రదాయం ప్రకారం భోగి మంటను వెలిగించారు. అనంతరం విద్యార్థినిలు సంప్రదాయబద్ధంగా పొంగలిని వండి దేవునికి నివేదించి, అందరికీ పంచిపెట్టారు. భోగి మంటల చుట్టూ కోలాటం వేసి విద్యార్థులు అందరినీ అలరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. రంగవల్లి పోటీల్లో మొదటి బహుమతిని ఐశ్వర్య ఌ టీమ్ గెలుచుకోగా, రెండవ బహుమతిని బిందు ఌ టీమ్ దక్కించుకున్నారు. విజేతలకు కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎస్. ప్రసాద్, కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. వీరశంకర్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ బి. మనోరమ దేవి, ఫెస్టివల్స్ కమిటీ కోఆర్డినేటర్ డి. మమతతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

### - ప్రభుత్వ ఆసుపత్రుల యందు కాన్పులు అయ్యేటట్లు చూడాలి
### - ప్రాథమిక వైద్యాధికారులు
### డాక్టర్ సురేష్ బాబు , డాక్టర్ రోషిణి, డాక్టర్ హేమలత



దువ్వూరు, మేజర్ న్యూస్ : గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి అని ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం" దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హెచ్. సురేష్ బాబు మెడికల్ ఆఫీసర్ మరియు , డాక్టర్ హేమలత,డాక్టర్ షేక్ రోషిణి ల వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది . ఈ కార్యక్రమం లో దువ్వూరు మండలం పరిధిలో ని అన్ని సచివాలయం పరిధిలో ని గ్రామాల నుండి 43మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు, వీరిలో 24 మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది మరియు అందరికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, మరియు వారికి ఎత్తు, బరువు, హెచ్ బి గ్రూపింగ్, రక్త పరీక్ష లు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు చేసినట్లుడాక్టర్ లు తెలిపారు. ఈకార్యక్రమంలో రక్త హీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పోషకాలు కల్గిన చిక్కీలు, ప్రోటీన్స్ విటమిన్స్ కల్గిన కోడిగ్రుడ్లు పాలు ఖనిజలవణాలు, క్యాల్షియమ్ కల్గిన రాగి పిండి తో చేసిన రాగి జావ మొదలైనపోషకాలు కల్గిన ఆహారం తీసుకో వాలని గర్భిణీ స్త్రీలకు తెలిపారు. ఆకు కూరలు ప్రతి రోజు తీసుకొనే ఆహారం లో ఉండాలని తెలిపారు. ప్రమాద కర గర్భిణీ స్త్రీలు డాక్టర్స్ పర్యవేక్ష ణ లో ఉండాలని వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వఆసుపత్రి కి వచ్చికాన్పులు చేయించు కోవాలని అన్నారు. ప్రభుత్వం వారు అందించే ప్రోత్సహకాలు జనని సురక్ష, ప్రధాన మంత్రి మాతృత్వ వందనయోజన, జనని శిశు సురక్ష యోజన పథకాల ద్వారా ప్రతి గర్భిణీస్త్రీ లబ్ది పొందాలని డాక్టర్ లు కోరారు.. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, శాంతకుమారి, శివగంగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ జయన్న, సిహెచ్ ఓ లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు పాదయాత్ర : ముదిరెడ్డి శివరామిరెడ్డి

### చెన్నూరు నుంచి అహోబిలం లక్ష్మ నరసింహ స్వామి క్షేత్రానికి పాదయాత్ర



చెన్నూరు మేజర్ న్యూస్ : హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా అహోబిలం శ్రీ లక్ష్మ నరసింహ స్వామి క్షేత్రానికి పాదయాత్ర చేపట్టినట్లు చెన్నూరు కు చెందిన మాజీ మండలాధ్యక్షుడు ముదిరెడ్డి శివరామిరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 6 గంటలకు చెన్నూరు బ్రాహ్మణ వీధిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చెన్నూరుకు చెందిన హిందూ ధర్మ పరిరక్షణ నాయకులు జి.ఎన్.భాస్కర్ రెడ్డి,కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,ఆకుల ప్రసాద్ బాబు తదితరులు ముదిరెడ్డి శివరామిరెడ్డిని పూలమాలలతో సత్కరించి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర చెన్నూరు మీదుగా కొండపేట గ్రామానికి చేరుకోగానే హిందూ ధర్మ పరిరక్షణ సభ్యులు తుంగా చంద్రశేఖర్ యాదవ్, దుంప నాగిరెడ్డి,మన్యం సుబ్బారెడ్డి తదితరులు ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముదిరెడ్డి శివరామిరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణతో పాటు భక్తి, ఐక్యత మరియు ఆధ్యాత్మిక భావనను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ పాదయాత్ర కొండపేట గ్రామం నుంచి కడప--కర్నూలు హైవే రోడ్డుమార్గంగా ఖాజీపేట, మైదుకూరు,దువ్వూరు వరకు కొనసాగి ఆదివారం సాయంత్రానికి అహోబిలం చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. ఈ పాదయాత్రలో ముదిరెడ్డి శివరామిరెడ్డి వెంట అల్లి శ్రీరామమూర్తి,ఓబుల్ రెడ్డి, పొట్టిపాటి జగదీశ్వర్ రెడ్డి, రాంబాబు,కిట్టయ్య,టాక్టర్ కిట్టయ్య,దిలీప్ రెడ్డి,దినేష్ రెడ్డి, సుబ్బారెడ్డి,రవి రెడ్డి తదితరులతో పాటు అధిక సంఖ్యలో హిందూ ధర్మ పరిరక్షణ సభ్యులు పాల్గొన్నారు.

## వైయస్ అభిషేక్ రెడ్డికి నివాళులర్పించిన వైఎస్ భారతి రెడ్డి కడప ఎంపీ



పులివెందుల మేజర్ న్యూస్ : పారిశ్రామికవేత్త వైఎస్ ప్రకాష్ రెడ్డి మనవడు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి కుమారుడు వైఎస్ అభిషేక్ రెడ్డి సమాధి వద్ద రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. వైయస్ భారతి రెడ్డి తో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి వైయస్ ప్రకాష్ రెడ్డి వైఎస్ ప్రతాపరెడ్డి వైఎస్ వెంకటరెడ్డిలు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ఆయన సమాధి వద్ద పుష్పాలు ఌ ఉంచి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి అందరి మ న్ననలను పొందిన గొప్ప యువనాయకుడు వైయస్ అభిషేక్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పాల్గొంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో వైఎస్ అభిషేక్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు అటువంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఆయనకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించాలన్నారు

## ఉపాధి హామీ పరిరక్షణకై నేడు మదనపల్లెలో ఉపవాస దీక్ష

**- జయప్రదం చేయాలని డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ పిలుపు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ వీబీ జి - రామ్ జీ పేరుతో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని,ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఒక్కరోజు ఉపవాసదీక్షకు పిలుపునిచ్చిందని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐసిసి,ఎపిసిసి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పరిరక్షణ పోరాటంలో భాగంగా జనవరి 11వ తేదీ ఆదివారం మదనపల్లె పట్టణం,అంబేద్కర్ సర్కిల్ నందు ఉదయం 11 గంటలకు ఒక్కరోజు ఉపవాస దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన దీక్షలో అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జీలు,ముఖ్య నాయకులు,జిల్లా కమిటీ సభ్యులు,సెంట్రల్ ఆర్గనైజేషన్ చైర్మన్లు,పట్టణ,మండల అధ్యక్షులు,కమిటీ సభ్యులు,కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మొటుకు రెడ్డిశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం: వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



సంబేపల్లి మేజర్‌న్యూస్ : సంబేపల్లె మండలం నాగిరెడ్డిగారిపల్లె గ్రామం, మొటుకు వాండ్లపల్లెకు చెందిన విశ్రాంత కోఆపరేటివ్ బ్యాంకు డివిజనల్ అధికారి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మొటుకు రెడ్డిశేఖర్ రెడ్డి అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. శనివారం మొటుకు వాండ్లపల్లె లో నిర్వహించిన రెడ్డిశేఖర్ రెడ్డి దశదిన కర్మకాండలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం, పేదల సంక్షమం కోసం, అలాగే వైఎస్ఆర్ సీపీ పార్టీ బలోపేతం కోసం మొటుకు రెడ్డిశేఖర్ రెడ్డి అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాగారంజాన్ వలీ, రామ్‌నాథ్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.

## విజ్డమ్ విద్యాసంస్థలందు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు




రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు, కోత్త బజార్ మరియు గాంధీనగర్ నందలి విస్డం సెంట్రల్ స్కూల్, విజ్డం సీబీఎస్ఈ స్కూల్ నందు విద్యాసంస్థల చైర్మెన్ ప్రదీప్ అధ్యర్యంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథులుగా ప్రొఫెసర్. ముకుంద లక్ష్మ ( హర్టికల్చర్) మరియు ఉమదేవి (సైనాకాలజిస్టే) హజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మెన్ ప్రదీప్ సంక్రాంతి పండుగ గోప్పతనాన్ని, ఎలా జరుపుకోవాలో పిల్లలకు వివరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు వేషాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమము నందు పాఠశాలల చైర్మెన్ ప్రదీప్ , అడ్మిన్ డైరెక్టర్ మదన్మోహన్ , (ప్రిన్సిపాల్ ప్రియాంక , ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, పాథశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గోని విజయవంతం చేశారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని 4వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్షలు

**మద్దతు తెలిపిన రాయచోటి నియోజకవర్గ కళాకారులు**



రామాపురం మేజర్ న్యూస్ : రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఇండియన్ యూనియ న్ ముస్లిం లీగ్ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం రాయచోటిలోని కాలేజీ గ్రౌండ్ లో నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలకు రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు సంబంధించిన సకల కళాకారులు మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. బంగ్లా ఎదురుగా కాలేజీ గ్రౌండ్లో ఈ సందర్భంగా దీక్ష లో అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని హామీని ఇచ్చి మరచి రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మార్చడం బాధాకరమన్నారు. పోలవరం అతి చిన్న నియోజకవర్గశీ జిల్లా కేంద్రం చేసినప్పుడు, పాత చిత్తూరు జిల్లాను మూడు జిల్లాలుగా ప్రకటించిన నప్పుడు రాయచోటి చుట్టూ 14 మండలాలను కలుపుకొని రాయచోటిని జిల్లా గా ఎందుకు ప్రకటించకూడదని ఆయన ప్రశ్నించారు. రాయచోటి ప్రజలకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెంటనే దీనిపై పరిశీలించి జిల్లా కేంద్రంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. సామూహిక నిరాహార దీక్షలో భాగంగా రాయచోటి నియోజకవర్గం లోని కళాకారులు తమ మద్దతును ప్రకట్టించడం ఆనందదాయకం అన్నారు. నటుడు, చిత్రకారుడు, రంగస్థల దర్శకుడు అభినయ్ , రంగస్థల కళాకారుడు తుమ్మలహరినాథ్,కళాకారుడు హరిదాసు రామచంద్ర, అన్నమయ్య సకల కళాకారుల అధ్యక్షులు నాగయ్య,రిటైర్డ్ టీచర్ భాస్కర్ రెడ్డి, హార్మోనిస్ట్ పార్థసారథి (స్వామి) సురేష్ బాబు, భజన గురువులు,కళాకారులు జయరాం,శ్రీరాములు,సురేంద్ర, వెంకటస్వామి,ఆంజనేయులు, రామాంజులు డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష,డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్,రాయచోటి పట్టణ అధ్యక్షులు బాబా సర్దార్, జిల్లా కిసాన్ సెల్ ప్రెసిడెంట్ సురేంద్ర రెడ్డి తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## సంక్రాంత్రికి ఊర్లకి వెళ్లే కుటుంబాలు జాగ్రత్తలు పాటించాలి

**- మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి - పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశం**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ వేళ ప్రజలు తమ ఇంటి భద్రత పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ధీరజ్ కునుబిల్లి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊర్లకు వెళ్లే క్రమంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున,ప్రజలను చైతన్య పరచడానికి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైకుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పండుగ సెలవుల్లో ఇళ్లను వదిలి వెళ్ళే వారు పాటించవలసిన కీలక భద్రతా సూచనలను ఆయన పత్రికా ప్రకటన ద్వారా విడుదల చేశారు. ఇంటి తలుపులకు,బాల్కనీలకు నాణ్యమైన తాళాలు వాడండి. గేట్లకు బయట నుంచి కాకుండా,లోపలి వైపు తాళం వేయడం వల్ల మీరు ఇంట్లో లేరనే విషయం బయటి వారికి తెలియకుండా ఉంటుంది. ఇంట్లో భారీ నగదు,బంగారు ఆభరణాలు ఉంచవద్దు. వాటిని బ్యాంక్ లాకర్లలో లేదా నమ్మకస్థులైన బంధువుల వద్ద ఉంచడం క్షమకరం. ఇంటి పరిసరాల్లో హై రిజల్యూషన్ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోండి. వీటిని మీ మొబైల్ ఫోన్‌కు అనుసంధానించడం ద్వారా ఎక్కడి నుంచైనా మీ ఇంటిని పర్యవేక్షంచవచ్చు. ఊరెళ్లే వారు తప్పని సరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా బీట్ కానిస్టేబుల్‌కు సమాచారం ఇవ్వాలి. దీనివల్ల గస్తీని ముమ్మరం చేసే వీలుంటుంది. మీరు లేని సమయంలో మీ ఇంటి పరిసరాలపై కన్నేసి ఉంచమని నమ్మకమైన పొరుగువారికి చెప్పండి. ఇంటి ముందు వార్తా పత్రికలు,పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూసుకోమని కోరండి. ప్రయాణ వివరాలు,లైవ్ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా దొంగలకు సులభంగా సమాచారం అందుతుంది. పండుగ ముగిసి ఇంటికి చేరిన తర్వాతే ఫోటోలను షేర్ చేయండి. రాత్రి వేళల్లో ఇంటి ఆవరణ,గ్యారేజ్ ప్రాంతాలు వెలుగుతో ఉండేలా చూడండి. చీకటి దొంగలకు అవకాశాన్ని ఇస్తుంది.



**పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు**

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు,పట్టణాలు మరియు కాలనీల్లో పోలీస్ వాహనాల ద్వారా మైకులను ఉపయోగించి ప్రజలకు రక్షణ సూచనలు వివరించాలి. మైకుల ద్వారా అవగాహన కల్పిస్తూనే రాత్రి వేళల్లో పెట్రోలింగ్ మరియు బీట్ కానిస్టేబుళ్ల తనిఖీలను మరింత పటిష్టం చేయాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే ప్రజలు ఫోటో తీసి డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషనుకు సమాచారం ఇచ్చేలా ప్రజలను ప్రోత్సహించాలి. మీ భద్రత మా బాధ్యత,కానీ మీ జాగ్రత్త మాకు అదనపు బలం. పోలీసుల సూచనలు పాటించి,నేరరహిత సమాజానికి సహకరిస్తూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆకాంక్షంచారు.

## ఇది ఒక భవనం మాత్రమే కాదు.. సేవలకు నిలయం

**- రేపటి తరాలకు వెలిగించే సేవా దీపం - చిన్న సాయం సేవా స్వప్నానికి సహకారం - సేవల ప్రయాణానికి చేయూతనిద్దాం**



పులివెందుల మేజర్ న్యూస్: మూడు దశాబ్దాలుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అనాధలు, అభాగ్యులు, ఆపన్నహస్తం కోరుకునే వారి జీవితాల్లో ఆశ వెలిగిస్తోంది. సమాజం పట్టించుకోని అనేక సమస్యలకు ఈ సమితి తన సేవలతో పరిష్కార మార్గం చూపింది. నిరంతర సేవలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ సంస్థకు ఇప్పుడు శాశ్వతమైన ఆశ్రయం అవసరమైంది. ఈ లక్ష్యంతో చేపట్టిన నూతన భవన సముదాయం నిర్మాణానికి కొంతమంది దాతలు ముందుకు వచ్చి చేయూతనిచ్చారు. వారి సహకారంతో భవనం ప్రస్తుతం 50 శాతం వరకు పూర్తయింది. అయితే మిగిలిన నిర్మాణం పూర్తి కావాలంటే ఇంకా మరిన్ని దాతల సహకారం అత్యవసరం. ఇది కేవలం ఒక భవనం కాదౌ సేవలకు నిలయంగా మారే ఆశ్రమం. రేపటి తరాలకు సేవా దీపం వెలిగించే కేంద్రం. ఒక్కొక్కరి చిన్న సహాయం కలిసివస్తే, పెద్ద సేవా స్వప్నం సాకారం అవుతుంది. సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణానికి చేయూతనిచ్చితే, సేవల ప్రయాణం మరింత బలంగా కొనసాగుతుంది. విరాళాల కోసం పిలుపు : మూడు దశాబ్దాలుగా నిశ్శబ్దంగా సేవల దీపం వెలిగిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితికి ఇప్పుడు మీ చేయూత అవసరం. అనాధలు, అభాగ్యులు, ఆపన్నహస్తం కోరుకునే వారిని ఆదుకుంటూ సాగుతున్న ఈ సేవా ప్రయాణం నిరంతరం కొనసాగాలంటే, శాశ్వత సేవా కేంద్రంగా నిలిచే నూతన భవన సముదాయం అత్యవసరమైంది. ఇప్పటికే కొంతమంది దాతల సహకారంతో భవనం 50 శాతం వరకు పూర్తయింది. కానీ మిగిలిన నిర్మాణం పూర్తవ్వాలంటే ఇంకా మరిన్ని మంచి మనసులు ముందుకు రావాల్సి ఉంది. ఇది ఇటుకలు, సిమెంటుతో కట్టే భవనం మాత్రమే కాదు. ఇది ఆశకు చిరునామా, సేవకు నిలయం, మానవత్వానికి సాక్ష్యం. మీ విరాళం చిన్నదైనా సరే, ఆ సహాయం పెద్ద జీవితానికి ఆశనిస్తుంది. మీ చేయూతతో ఒక సేవా స్వప్నం సాకారం అవుతుంది. రండి స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణంలో భాగస్వాములు అవుదాం. సేవా దీపాన్ని తరతరాలకు వెలిగిద్దాం


# ఘనంగా ప్రారంభమైన రాయలసీమ నృత్యోత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శ్రీనటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో శనివారం రాయలసీమ సంగీత నృత్యోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ పూతి భావన మాట్లాడుతూ భరతనాట్యం, కూచిపూడి, జానపదనృత్యాలు వంటి కళలు కొందరికే అబ్బుతాయని వాటిని భావి తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. ఆర్కేవ్యాలీ ట్రిపుల్కటి డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి గుప్త మాట్లాడుతూ ట్రిపుల్ ఐటిలో విద్యార్థులను శాస్త్రీయ నృత్యాల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇటీవల చెన్నైలోని హిందూస్థాన్ యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ యూత్ ఫెస్ట్ లో తమ విద్యార్థులు 5వ స్థానంలో నిలిచారన్నారు. పట్టణంలో సంగీత నృత్య ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమని చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఎన్.నాగార్జున పేర్కొన్నారు. నటరాజ కళాక్షేత్రం నాట్య గురువు నాట్యవిశారద మోహిద్దీన్ మాట్లాడుతూ కళలు, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రెండవ సారి ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమలోని పలు ప్రాంతాలకు చెందిన దాదాపు 250 పైగా నృత్యకారులు పాల్గొన్నారు. కూచిపూడి, భరతనాట్యము, జానపదనృత్య విభాగాల్లో బృంద, వ్యక్తిగత నాట్య విభాగాల్లో నృత్యకారులు తమ నాట్య నైపుణ్యంతో అందిరిని అలంరించారు. నాట్య గురువులకు శివకరకంకణ బిరుదు, చిన్నారులకు శివపాదమంజరి అవార్డులను అందించి జ్ఞాపిక, ప్రశంశా పత్రంతో సత్కరించారు. ఆదివారం కూడా రాయలసీమ నృత్యోత్సవాలు కోన సాగనున్నాయి. కార్యక్రమంలో వెంకటేశ్వరడిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అర్కట వేముల హరినారాయణ, పలు ప్రాంతాలకు చెందిన నాట్యగురువులు, విద్యార్థుల తల్లిదండ్రులు. కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసం పెంపొందించేవి క్రీడలే

### జిల్లా యువ అధికారి ప్రదీప్ కుమార్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా స్థాయిలో కడప మున్సిపల్ గ్రౌండ్‌లో భారత ప్రభుత్వం యువ జన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ (మై భారత్ - కడప) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పురుషుల వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను మై భారత్ జిల్లా యువ అధికారి ప్రదీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండాలంటే, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలంటే నిరంతరం క్రీడల్లో పాల్గొనడం ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, మాటలలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మై భారత్ కమిటి మెంబర్ బొమ్మన విజయ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని, మై భారత్ కమిటి మెంబర్ గురునాథ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా మలచుకోవాలని సూచించారు. డి.ఎస్.డిఅబశ్రీశ్రీఓ గౌస్ భాష మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పోటీలలో పురుషుల వాలీబాల్‌కు 16జట్లు పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ రిఫరీ కాశీ సాయి లోకేష్, స్టేడియం సిబ్బంది, మై భారత్ కేంద్ర సిబ్బంది వాలంటీర్ లు జిల్లా యువత పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి వృషభాచలేశ్వరునికీ విశేష పూజలు

### గజలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా శనివారం గజలక్ష్మి దేవిగా శ్రీలక్ష్మి వృషభాచలేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కర్నాటక రాష్ట్రం నుంచి గజమాలలు, తామర పుష్పాలతో స్వామిని గజలక్ష్మి దేవిగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తామర పుష్పాలతో మహిళలచే సాముహిక లక్షర్చన పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ సుభాష్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# 1008 అరటి పండ్లతో అలంకరణలో స్వయంభు లక్ష్మనరసింహ స్వామి






**బద్వేల్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ ఈలక్ష్మనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వైభవంగా హెూమం,అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు1008 అరటి పండ్లతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 12/01/2026వ తేదీన స్వామి వారి జన్మ నక్షత్రం అలాగే నవమి సోమవారం రోజున నరసింహా స్వామి ని దర్శించుకోవటం వలన ఋణ బాధలు,దీర్ఘ కాళిక అనారోగ్య సమస్య, సర్ప దోషం,సంతాన సమస్య ఉన్న వాళ్లకి కి దోషాలు ఎమి అయినా ఉంటే తొలగి పోయి సంతానం కలుగుతుంది అని ఈ విశిష్టమైన మాసం ధనుర్మాసం అలాగే వారం స్వామి జన్మ నక్షత్రం కనుక భక్తులు స్వామి దర్శించుకొని గ్రహ దోషాలు, సర్ప దోషాలను తొలగించుకొని సంపూర్ణ ఆశీర్వాదం స్వికరించ వలసినది స్వామివారు తెలియజేశారు, తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది,అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించినవారు నెల్లూరు ఏపీలిగుంట గ్రామానికి చెందిన నన్నపురెడ్డి హాజరత్ రెడ్డి ధర్మపత్ని వరలక్ష్మ మరియు వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**- రూ.45 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ - టీడీపీ కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి - టీడీపీ నాయకులు మిల్లు శ్రీనివాసులు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని దువ్వూరు మండల టీడీపీ పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, టీడీపీ నాయకులు మిల్లు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ దువ్వూరు మండలంలోని ఇడమడక గ్రామ పంచాయతీలో యన్ఆర్ జిఎస్ నిధుల కింద ఇడమడక సచివాలయం నుండి కడప-కర్నూల్ హైవే వరకు 45లక్షల రూపాయల నిధులతో సిమెంటు రోడ్డును మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం గత 2010 వ సంవత్సరం నుండి ఇడమడక గ్రామ శివారులో నేషనల్ హైవే రోడ్డు వచ్చినప్పటి నుండి మా గ్రామానికి హెచ్ హెచ్ రోడ్డు కు కట్ పాయింట్ లేక గ్రామంలోకి రావడానికి వివిధ గ్రామాల ప్రజలు ఎంతోమంది ప్రాణాలు ప్రతి సంవత్సరం పోగొట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదాలు ముఖ్యంగా ఇడమడక, ఉప్పలపాడు, బయనపల్లె,నారాయణపల్లె,కృష్ణం పల్లి, చిన్నవంగలి, పెద్ద వంగలి గ్రామ రోడ్డు నిర్మాణం వల్ల ఆ గ్రామాలకు ఇక మీదట ప్రమాదాల వలన ప్రాణ నష్టం జరగదని, ఈ పనులకు సంహరించినందుకు కృతజ్ఞతతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇడమడక సర్పంచ్ చింతలపూరి నరసమ్మ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ ముద్దం వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దం రమణయ్య,జనసేన నాయకులు వెంకటరమణ,దువ్వూరు ఎంపీడీవో జె.సుబ్బారెడ్డి, ఉపాధి ఏపీఓ లక్ష్మనారాయణ, పంచాయతీరాజ్ ఏ ఈ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర రెడ్డి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుభాష్, వి ఆర్ ఓ హరి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధుడికి సంప్రదాయ అంత్యక్రియలు


### మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా అభి చారిటబుల్ ట్రస్ట్ సేవలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** అనాధలు, అభాగ్యుల పట్ల అభి చారిటబుల్ ట్రస్ట్ చూపుతున్న సేవా భావం మరోసారి మానవత్వానికి అద్దం పట్టింది, తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న నంద్యాల జిల్లాకు చెందిన చెమికల్ సుబ్బరెడ్డి (60) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. విజయబాబు వెంటనే స్పందించి, ట్రస్ట్ సభ్యులతో కలిసి అక్కడికి చేరుకుని సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు, ఎవరు లేకుండా మరణించిన వృద్ధుడిని అనాధగా చూడకుండా, కుటుంబ సభ్యులు ఉన్నట్టుగా అన్ని సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు చేయడం అభి ట్రస్ట్ మానవత్వానికి నిదర్శనమని గ్రామస్థులు ప్రశంసించారు, ఈ సందర్భంగా అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. విజయబాబు మాట్లాడుతూ అనాధలను, అభాగ్యులను ఆదరించడం, అన్నం పెట్టడం, అంత్యక్రియలు నిర్వహించడం మహా పుణ్యకార్యం, ఎవరు లేక మరణించినా మేమున్నాం అనే ధైర్యాన్ని ఇవ్వడమే మా ట్రస్ట్ లక్ష్యం అని అన్నారు, అలాగే ఆశ్రమ నిర్వాహకుడు నాగేంద్ర మాట్లాడుతూ అభి చారిటబుల్ ట్రస్ట్ ఎప్పటికప్పుడు మాకు అండగా నిలుస్తూ అనాధ వృద్ధులకు గౌరవంతో సేవలు అందించడం అభినందనీయం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య, కన్నయ్య, అభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

### ప్రజా సమస్యల ప్రతిబింబంలో సూర్య ముందంజు
### ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్



చిట్వేలి, మేజర్‌న్యూస్ : నేటి దినపత్రిక సూర్య పేపర్, నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం, తిరుపతి జిల్లా చిట్వేలి మండలంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, తనయుడు ముక్క సాయి వికాస్ రెడ్డి, టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, కూటమి నాయకులతో కలిసి సూర్య, క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిరంతరం వార్తల రూపంలో ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు. చేరవేయడంలో నేటి దినపత్రిక సూర్య, కీలక పాత్ర పోషిస్తుందని వారు ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజల విశ్వాసాన్ని చెరగని పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలను అందిస్తూ ఆదర అభిమానాలు పొందుతున్న నేటి దినపత్రిక సూర్య, యాజమాన్యానికి నేటి దినపత్రిక సూర్య, పాత్రికేయులకు, ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేటి దినపత్రిక సూర్య, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యపూజ స్వామి తలనీలాల వేలం వాయిదా



సిద్దవటం మేజర్ న్యూస్ : నిత్యపూజ స్వామి తలనీలాల వేలం పాట రెండవ సారి వాయిదా పడింది. మండలకేంద్రమైన సిద్దవటం రంగనాథ స్వామి ఆలయంలో శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పాటను రూ. 5 లక్షలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్, ఆలయ ఛైర్మెన్ రాజేంద్ర ప్రసాద్, ఈఓ శ్రీధర్ లు ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ 5.25 లక్షలు, రామూర్తి 5.35 లక్షలు, బ్రహేంద్ర 5.40 లక్షల వరకు పాడారు. గత ఏడాది మహాశివరాత్రి పార్వదినాల్లో తలనీలాలు రూ. 5.51 లక్షలు పలికింది. గత ఏడాది కంటే ఈ ఏడాది తక్కువ ధర పలకడం సరైన పాట రాకపోవడంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేలం పాటను మరోసారి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయశాఖ సిబ్బంది చంద్ర, పాటదారులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




సిద్దవటం మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ సాయి హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టత ను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిదాసు వేషాలు, ఆడపిల్లలు పట్టు బట్టలను ధరించి రంగవల్లికలను వేయడం జరిగినది. గంగిరెద్దులు, కోడిపందాల ఆటలలో ఉత్సహంగా పాల్గొన్నారు. పిల్లలకు భోగి పండ్లను తలపై పోసి అందరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గాలి పటాలను కేరింతలు కొడుతూ ఎగురవేశారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేయడం జరిగినది. పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రేవతిదేవి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులకు పరిష్కారం



రైల్వే కోడూరు,మేజర్ న్యూస్; గత కొద్దిరోజులుగా కురిసిన భారీ వర్షాలకు జలమయమైన రైల్వే కోడూరు మండలం బొజ్జవారిపల్లె గ్రామ పంచాయతీ రైల్వే గేట్ 86,87 లు పూర్తిగా మునిగిపోవడంతో బంగ్లామిట్ట, చెన్నరాజు పోడు, బాలిరెడ్డి పల్లి,వూర్లగట్టు పాడు , వై.కోట గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్థులు తన దృష్టికి తీసుకు రాగా,రైల్వే అధికారాల తో మాట్లాడి పంపుల సహాయంతో భగీరథ ప్రయత్నంతో నీటి ను తోడించి,శాశ్వత పరిష్కారం చూపిన డిఆర్ సి సి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డినీ ఈ రోజు గ్రామస్తులు శాలువ తో సత్కరించడం జరిగినది. యుద్ధ ప్రాతిపదకన పని చేపించిన భరత్ కుమార్ రెడ్డి గారికి, అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో పాలకమండలి తొలి సమావేశం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ఇటీవల నూతన పాలకమండలి ఏర్పాటైన తరుణంలో శనివారం తొలి సమావేశం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. సమావేశంలో ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ జె వెంకటసుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలక మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో ఆహ్వానము పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమావేశంలో చైర్మన్ వంగర నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నవంబర్ 1న బ్యాంకు బ్యాలెన్స్ 55,787.82 రూపాయలు, ఉండగా, షాపు రూముల బకాయిలు 56,70,000 రూపాయలు ఉండగా నెల వ్యవధిలో బకాయి మొత్తం వసూలు చేసినట్లు వివరించారు. సమావేశంలో ముఖ్య అంశాలు ఆలయ చరిత్ర వెలికి తీయుట, ఆలయ అభివృద్ధి, ఆలయం మొత్తం రంగులు వేయించుట, కుంభాభిషేకం, తదితర అంశాల గురించి చర్చించారు. ఆలయంలో జరిగినటువంటి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం పరిచారు. ప్రొద్దుటూరు నడిబొడ్డున శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి సంబంధించి ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్ తో చర్చించి ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని హామీ ఇచ్చారు.

# విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు వద్ద గల విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం విద్యార్థులు మకర సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి అందమైన సంప్రదాయ వస్త్రాల్లో ఉల్లాసంగా పాల్గొని ఎంతో అందంగా మెరిశారు. ఈ పండుగ దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో జరుపుకుంటారని విద్యార్థులు తెలుసుకున్నారు. లోహ్రి,మాఘ్ బిహూ,సంక్రాంతి,పొంగల్,మఘురా విలాకు వంటి పేర్లను పిల్లలు తెలుసుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీనిని పంటల పండుగగా ఎందుకు పిలుస్తారో ప్రతి ఆచారం వెనుక ఉన్న శాస్త్రీయ సాంప్రదాయ కారణాలను కూడా తెలుసుకొని వారు నేర్చుకున్నారు. ధ్యాన్ చంద్,ఏ.పీ.జే,మహాత్మా,నైటింగేల్ ఈ నాలుగు జట్ల మధ్య నిర్వహించిన పోటీలు మరింత ఉత్సాహాన్ని అందించాయి. మకర సంక్రాంతి సంబరాలను ప్రతిబింబించే అందమైన రంగవల్లులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో ఆనందం పొందారు. పిల్లలు గుడిసెలను నిర్మించి,పొంగల్‌తోపాటు ఇతర వంటకాలను నైవేద్యంగా సమర్పిస్తూ పూజలు నిర్వహించి ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు పండుగ ప్రాధాన్యతను వివరించి,న్యాయనిర్ణేతల బృందాన్ని జట్ల మధ్యగా తీసుకెళ్లి వివరణ ఇచ్చారు. గాలిపటాల ఎగరేసే పోటీ బాలురకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సృజనాత్మకత,రంగవల్లి,ప్రదర్శన మరియు పొంగల్ రుచులు వంటి విభాగాలలో మార్కులు కేటాయించబడ్డాయి. మహాత్మా గాంధీ జట్టు మొత్తం విజేతగా నిలిచి ట్రోఫీని గెలుచుకోగా,ఏ.పీ.జే జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జే.రోజ్లిన్ ప్రియ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సామరస్యం మరియు కుటుంబ బంధాల ప్రాధాన్యతను పునరుద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మహాత్మా జట్టును అభినందించడంతోపాటు,ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది మొత్తం బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా విద్యార్థులందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తవారిపల్లిలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమం

**- హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్**



మదనపల్లె : మండలంలోని కొత్తవారిపల్లి గ్రామపంచాయతీ కాశీరావుపేటలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు స్థానిక సర్పంచ్ మహేష్ బాబు,ఎన్డిఏ కూటమి నాయకులు సహదేవ,ప్రసాద్ ,ద్వారక తదితరులతో కలిసి పాల్గొని గత ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి చిత్రంతో ముద్రించిన పాసుబుక్కుల స్థానంలో నేడు రాజముద్రపు కలిగిన పాసుబుక్కులను పంపిణీ చేయడం జరిగింది.సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంత ప్రజల భూముల హక్కులను డిజిటల్ సర్వే ద్వారా అత్యాధునికమైన టెక్నాలజీ ఉపయోగించి డ్రోన్ల ద్వారా సరిహద్దులను గుర్తించి గ్రామ కంటాలను రికార్డులు లేనటువంటి భూములను చట్టబద్ధత కల్పించి బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రారంభించిన ప్రధానమంత్రి స్వమిత్వ కార్యక్రమంలో భాగంగా ఆనాడు 2021 నుండి 2025లోపు ఏపీలో పూర్తి చేయవలసిన రీసర్వే,గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా,పూర్తిగా పథకం పేరు మార్చి జగనన్న భూ రక్ష పేరుతో గ్రానైట్ రాళ్లని పాతడానికి 935 కోట్లు వృధా ఖర్చు చేసి తప్పుల తడకగా నిర్వహించిన రీసర్వేని మరికొంత కాలం పొడిగించి,నేటి ఎన్డీఏ ప్రభుత్వం విజనరీ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంయుక్తంగా కలిపి నిర్వహిస్తున్న మీ భూమి – మీ హక్కు కార్యక్రమాన్ని రైతులందరూ పూర్తిగా సద్వినియోగపరచుకొని,రీసర్వే జరగబోతున్న చిన్నతిప్ప సముద్రం, రేగంటివారిపల్లి, కొత్తవారిపల్లి, దుబ్బిగానిపల్లి, పోతబోలు, కోళ్లబైలు గ్రామాలకు సంబంధించిన రైతులందరూ తమ రికార్డులను తమ కుటుంబ వారసుల వివరాలను వారు రాసుకున్న భాగ పరిష్కారాల దస్తావేజులను రెవెన్యూ అధికారులకు సకాలంలో అందించి న్యాయం పొందాలన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాబట్టి రాజముద్ర తో కూడిన పాసు పుస్తకాలను మరల పంపిణీ చేయడం జరిగిందని,ఇందులో ఏదైనా పొరపాటు ఉన్నచో ప్రజలు అర్జీ ద్వారా వాటిని రెవెన్యూ అధికారులకు సమర్పించి తగు న్యాయం పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలసుబ్రమణ్యం వీఆర్వో రేవతి,నాగరాజు,సర్వేయర్ శ్రీనివాసులు పెద్దఎత్తున కాశిరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోడిపందాలపై పోలీసుల ప్రత్యేక నిఘా

**చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్**

చిట్వేలి మేజర్‌న్యూస్ : పచ్చని పల్లెల్లో సంక్రాంతి పండుగ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో పండుగ వాతావరణం ఉండాలని పల్లెల్లో ఎక్కడైనా కోడి పందాలు, పేకాట, పలు రకాల జూదం, ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని. చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. శనివారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అలాకాకుండా కోడిపందాలకు సైన్ అన్న వారిపై ప్రత్యేక నికా ఏర్పాటు చేశామన్నారు. బహిరంగ ప్రదేశాలలో డ్రోన్ల ద్వారా పరిశీలిస్తామన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పేకాట స్థావరాలపై ముందస్తుగానే నిఖా ఏర్పాటు చేస్తున్నామన్నారు. 21 గ్రామపంచాయతీల్లో పండుగ వాతావరణాన్ని చూడాలని కోరుకుంటున్నామన్నారు. ముందస్తుగా మండలం ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆదర్శ పాఠశాల అతిథి ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ముందు ఖాళీగా ఉన్న భౌతిక మరియు రసాయన శాస్త్ర పిజిటి లకు అతిథి ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని,పాఠశాల ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ఎంఎస్సీ బీఈడీ నందు 50% ఉత్తీర్ణత అనుభవం కలిగిన అధ్యాపకులు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ను తగిన విద్యార్హత పత్రాలతో సంప్రదించాలని కోరారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులకు తగిన ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపల్ కవిత తెలిపారు.

## ఆర్ అండ్ బి రోడ్డుకు పంచాయతీ మరమ్మత్తులు



రాజంపేట మేజర్‌న్యూస్: నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నందలూరు బస్టాండ్ ఆర్ఎస్ రోడ్డుకు వెళ్లే మార్గం దెబ్బతిని ప్రజలు ప్రయాణికులు వాహనదారులు పాదాచారులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆర్ అండ్ బి రోడ్డుకు గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలోశనివారం మరమ్మతులు చేశారు. అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రోడ్డు దెబ్బ తినడంతో పాటు వర్షం వచ్చినప్పుడల్లా నేను నిలబడి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని సర్పంచ్ సూర్యనారాయణ అనేకమార్లు జిల్లాస్థాయి లో జరిగే గ్రీవెన్స్ సెల్లో సమస్య పరిష్కరించమని అలాగే ఆర్ అండ్ బి .నేషనల్ హైవే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం కనబడలేదు. దీంతో చేసేది లేక సర్పంచ్ సూర్యనారాయణ చొరవ తీసుకొని గతంలో ఒక మారు రోడ్డుకు మరమ్మత్తులు చేయడం జరిగింది. అయితే భారీ వర్షాల కారణంగా ఆ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో తిరిగి మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని డస్ట్ చిప్స్ ద్వారా గుంతలను పూడ్చి రోడ్డును బాగు చేయడం జరిగింది. ఇది తాత్కాలికమే అయినా ప్రజల సౌకర్యార్థం చేయడం జరిగింది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి నేషనల్ హైవే అధికారులు స్పందించి ఒకరిపై ఒకరు చెప్పుకోకుండా రోడ్డు సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ కోరారు.

## ఎస్ టి యు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఎస్ టి యు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. శనివారం నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య సారథ్యంలో మైదుకూరు మండల శాఖ ప్రధాన భాద్యులు జి కిరణ్ కుమార్, ఇ ఈశ్వరయ్య, విజయ నరసింహ రాజు ల ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మైదుకూరులో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎస్ టి యు రాష్ట్ర బాధ్యులు,జిల్లా బాధ్యులు అందరూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో భోగిమంటలు, కోలాటాలు, గాలిపటాలు ఎగరవేయడం, మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు టెంకాయ దొర్లించే పందెం ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఇలియాస్ భాష,రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఎస్ టి యు సీనియర్ నాయకులు యు జయ రామయ్య, కె సురేష్ బాబు, పి రమణారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి యు సుబ్రమణ్యం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి జి రామ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కెవి రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ జి ఆర్ మల్లేశ్వర రెడ్డి మరియు మండల ఎస్ టి యు నాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కాకర్ల నాగార్జున నాయుడు

### పార్టీ ఉపాధ్యక్షులుగా కొండా వెంకటేష్ - మండల ప్రధాన కార్యదర్శిగా అనంతయ్య యాదవ్





చిట్వేలి మేజర్‌న్యూస్ : చిట్వేలి మండలం తెలుగుదేశం పార్టీ పురిటి బిడ్డ నుండి ఆ పార్టీని నమ్ముకుని ఆ పార్టీలో పలు హోదాలలో పార్టీకి సేవలందించిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు, కుమారుడు కాకర్ల నాగార్జున నాయుడు, చిట్వేలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొండా వెంకటేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మించల అనంతయ్య యాదవ్, ఎన్నికయ్యారు. శనివారం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, మాజీ ఇంచార్జ్ విశ్వనాధ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, రాష్ట్ర ఖాది చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి,రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, మాచినేని విశ్వేశ్వరరావు, మాకు సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ెలియజేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కాకర్ల నాగార్జున నాయుడు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తామన్నారు. అందరినీ కలుపుకొని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీ పుట్టినప్పటి నుండి మా పెద్దల నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ నే నమ్ముకుని ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మండలానికి ఎన్నికైన కార్యదర్శులు క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు ప్రతి ఒక్కరికి మొదటగా కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన వెల్లడించారు

## నేడే(11-01-2026) హిందూ సమ్మేళనం




వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండల పరిధిలోని ఓదివీడు పంచాయతీ ఆంజనేయపురం నందు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓదివీడు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త ఆలూరి రాఘవేంద్రతో పాటు ప్రముఖ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వాముల వారు హాజరవుతున్నట్లు తెలిపారు. సనాతన హిందూ ధర్మాన్ని అనుసరిస్తున్న హిందువులందరూ హాజరై విజయవంతం చేయాలని వారు తెలిపారు. అదే రోజున ఆంజనేయపురంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉన్నట్లు తెలిపారు. కళలకు అతీతంగా హిందూ బంధువులందరూ మనమంతా హిందూ బంధువులం అనే భావనతో హిందూ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. భారత దేశానికి ఆత్మ హిందూ ధర్మం అన్నారు. సంప్రదాయ, సంస్కృతికలకు ప్రతీక అయిన మన హిందూ ధర్మాన్ని సమైక్య పరచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలన్న ఉద్దేశమే ప్రధానమన్నారు. 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ నిరంతర కృషిని హిందూ బంధువులు గ్రహించి మేల్కొని హిందుత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. హిందువులంతా ఒక్కటే అనే నినాదంతో హిందూ దేవాలయాల వ్యవస్థను పరిరక్షణ చేస్తూ హిందూయిజాన్ని మేల్కొలపడమే లక్ష్యంగా చెప్పారు. హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసి హిందూ బాధ్యతను తెలుసుకోవాలని ఆకాంక్షంచారు. ..

## ముమ్మరంగా విద్యుత్ మరమ్మత్తు పనులు



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలో విద్యుత్ శాఖ ఏడి గోవిందరెడ్డి,ఏఈ సురేంద్ర ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్లు పరిధిలో ముమ్మరంగా మరమ్మత్తు పనులు చేపట్టారు. శనివారం ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు తంబళ్లపల్లె,కన్నెమడుగు, కుక్కరాజుపల్లి, కోసువారిపల్లి, గోపిదిన్నె సబ్స్టేషన్లలో లెవెన్ కె.వి ఎల్.ఏ.ఎస్ బిగింపు, మెయింటెనెన్స్ పనులు పూర్తి చేశారు. అదే విధంగా సబ్ స్టేషన్లలో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్ శంకర, నాగేంద్ర, అనిల్, ఇంతియాజ్, నాగేంద్రబాబు, శేషు, కాలేశా, రమేష్, సురేష్, ప్రవీణ్, రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పుడమి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లి పంచాయతీ దండువారిపల్లెలో శనివారం తంబళ్లపల్లె పుడమి ఏజెన్సీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ముగ్గుల పోటీల విజేతలకు పుడమి ఏజెన్సీ రాజు, మేనేజర్ మాధవ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరమణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగతో పాడి పంటలతో రైతులు తులతూగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ఎద్దులవారిపల్లి పంచాయతీ కి చెందిన మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## వర్ధమాన రాజకీయాలలో అజాతశత్రువు చల్లపల్లె నరసింహారెడ్డి

### - పుట్టినరోజు వేళ కొనియాడిన నాగూర్ వలి




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వర్ధమాన రాజకీయాలలో చల్లపల్లె నరసింహారెడ్డి అజాతశత్రువు లాంటి వారని ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు,టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా ప్రశంసించారు. శనివారం టిడిపి రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,ఉపాధ్యక్షులు పూసా మోహన్ రెడ్డి,బీజేపీ రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,సూదిళ్ల సుధాకర్,ఆయూబ్ బాషా,కోసూరి భవాని తదితరులతో కలిసి చల్లపల్లి నరసింహారెడ్డి నివాసానికి వెళ్లి గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు,విశ్వసనీయతకు నరసింహారెడ్డి మారుపేరుగా నిలిచారన్నారు. తన సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో ఎక్కడ మచ్చ లేకుండా బిజెపిలో జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారన్నారు. అదేవిధంగా విజయభారతి విద్యాసంస్థల అధినేత,గొప్ప విద్యావేత్త అయినటువంటి డాక్టర్ ఎన్. సేతుతో ఆయనకున్న గొప్ప అనుబంధాన్ని గుర్తుచేశారు. విజయభారతి పాఠశాలలో ఏ కార్యక్రమం నిర్వహించిన చల్లపల్లి నరసింహారెడ్డి ఆహ్వానిస్తారన్నారు. విద్యార్థులకు తన ప్రసంగాలతో చల్లపల్లి నరసింహారెడ్డి నైతిక విలువలు,సామాజిక స్పృహ పెంపొందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని కొనియాడారు. అనంతరం నరసింహారెడ్డి, సేతులను శాలువాలతో సత్కరించారు. పార్టీలకతీతంగా అందరిని ఆప్యాయంగా పలకరించి చల్లపల్లి నరసింహారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గౌతమి మహిళా కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు మండలం పెద్దశెట్టిపల్లి లోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలలో ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే గొప్ప పర్వదినం సంక్రాంతి అన్నారు. కళాశాల ఆవరణలో ముందుగా విద్యార్థులకు మెహిందీ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం తోరణాలు కట్టడం ముగ్గుల పోటీలు విద్యార్థులతో పాటు ఆధ్యాపకులు కూడా వంట పోటీలు నిర్వహించినట్లు తెలిపారు అలాగే తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి, కో-డైరెక్టర్ శైలూష, డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు ఆలీ జాబీర్, సుకుమార్, విజయమ్మ అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఉపాధి హామికిగాంధీ పేరు తొలగించరాదని నిరాహార దీక్ష




కడప టౌన్, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని ఆదివారం వన్ టౌన్ గాంధీ బొమ్మ దగ్గర నిరాహార దీక్ష చేస్తున్నామని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2006 ఫిబ్రవరి 2 తేదీన గౌరవ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ , వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి నేతృత్వంలో అనంతపురంలో ఉపాధి హామీ పథకం మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టి నిధులు మొత్తం కేంద్రం సమకూర్చే విధంగా చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చట్టం చేసి ప్రవేశపెట్టి అమలు చేస్తూ ఉంటే దానికి వ్యతిరేకంగా ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం చేయడం దారుణం అన్నారు ఇప్పుడు చేసే చట్టంలో కేంద్రం 60% రాష్ట్ర ప్రభుత్వం 40% అని చేయడం చాలా దారుణం అన్నారు రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు కాల క్రమేన అందించలేవని అందువల్ల ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు అందువల్ల ఇది మళ్లీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ఏమి పొందుపరిచారో అవి జరిగేంతవరకు కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాడుతామని ఆమె తెలిపారు అంతేకాకుండా ఈనెల 11 తేదీ నుండి ఏఐసీసీ, రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో జి రామ్ జీ చట్టం తీసుకురాకుండా మహాత్మా గాంధీ పేరు కొనసాగించేంతవరకు పోరాటం చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు , డివిజన్ ఇంచార్జ్ లు దాసరి శ్రీనివాసులు, జాబీర్ అలీ, సర్దార్ భాష, శామీర్ హుస్సేన్, సాదిక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్సార్సీపి జిల్లా ఐటీ వియింగ్ అధ్యక్షల సమావేశం

**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షలతో తాడేపల్లి పార్టీ ఆఫీసులో వర్క్ షాప్ నిర్వహించిన పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ఈ వర్క్ షాప్ లో అన్నమయ్య జిల్లా ఐటి వింగ్ ప్రెసిడెంట్ మొరవపల్లిలో శివారెడ్డి పాల్గొని అన్నమయ్య జిల్లా పార్టీ అభివృద్ధికి అలాగే జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడానికి శక్తివంచన లేకుండా కష్టపడి మన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని వారు పేర్కొన్నారు.

# డాక్టర్ కుంచం రణగర్జన



**ఆత్మగౌరవం చాటండిసీమ కోసం రాజీనామాలు చేయండి**

**సీమ లిఫ్ట్ ప్రాజెక్టుపై తాడోపేడో తేల్చుకుందాం**

**చంద్రబాబు సీమ ద్రోహాన్ని మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు నిలదీయండి**

**ఓటు వేసిన ప్రజల పక్షన నిలబడండి**

**కుంచం వెంకటసుబ్బారెడ్డి**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గుట్టు చప్పుడు కాకుండా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పీకను నొక్కేందుకు ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ఇది రాయలసీమ సమాజం ముమ్మాటికి సహించబోదని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కుంచం వెంకట సుబ్బారెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దుర్నీతికి తెరలేపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు చరిత్ర హీనులుగా మారిపోక తప్పదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పై చేసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయం అట్టుడికి పోతోందన్నారు. ముఖ్యంగా రాయలసీవ ప్రాంతానికి వరప్రదాయని అయిన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును అర్ధాంతరంగా అడ్డగోలుగా ఆలోచించి చీకటి ఒప్పందం మాదిరిగా పనులు ఆపివేయడాన్ని ముఖ్యంగా రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ సమాజం దృష్టిలో దోషిగా నిలబడాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. ఏపీ సర్కార్, ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబు పై నిప్పులు చెరిగారు. చంద్రబాబుతో ఏకాంతంగా భేటీ జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై చంద్రబాబు నోరు విప్పాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి దొంగల్లాగా ప్రవర్తిస్తారా అంటూ నిలదీశారు. నిండు సభలో ఒక ముఖ్యమంత్రి ఏపీ పరువు తీసే విధంగా ప్రకటన చేస్తే, చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదని కూడా ఆయన సూటిగా ప్రశ్నల వర్షం కురిపించారు. ఇది ముమ్మాటికి రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. అంతేకాకుండా రాయలసీమ ప్రాంతానికి తీరని అవమానం కింద పరిగణించాల్సి వస్తుందని కూడా స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పనులు ఆపడం వల్ల ఒక రాయలసీమ ప్రాంత ప్రజలకు అన్యాయం జరగడమే కాకుండా మరోవైపు 900 పైగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన నేపథ్యంలో ఆ పనులు చేసిన కాంట్రాక్టర్లు కూడా గంగలో కలిపినట్టేనా అంటూ విమర్శించారు. తెలుగుదేశం ఒక ప్రాంతీయ పార్టీ అని, ఆ పార్టీలో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మరియు ఇతర ప్రజాప్రతినిధులను చంద్రబాబు నాయుడు తన గుప్పిట్లో ఉంచుకున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు భయపట్టి ప్రజాప్రతినిధులు నోరు మెదపడం లేదని, ఇది కచ్చితంగా తమను ఎన్నుకున్న ఓట్లు వేసిన ప్రజలకు అవమానమేనని కూడా డాక్టర్ కుంచం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో 14 వేల క్యూసెక్కుల కెపాసిటీ ఉన్న నేపథ్యంలో దానిని 44 వేలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పెంచడం జరిగిందని అన్నారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టుకు ముఖ్యంగా రాయలసీమ లిఫ్టు ప్రాజెక్టుకు చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం జగన్ హయాంలో పట్టాలెక్కిందని పనులు ఊపందుకున్నాయి అని కూడా ఆయన స్పష్టం చేశారు. అత్యంత క్లిష్టమైన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు విషయాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరమే లేదని డాక్టర్ కుంచం తేల్చి చెప్పారు. దమ్మొంటే కూటమిలో ఉన్న ముఖ్యంగా టిడిపిలో ఉన్న ఎంపీలు మంత్రులు ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి బయటకు రావాలని స్పష్టం చేశారు. వారు తమ పదవులకు రాజీనామాలు చేసి రాయలసీమ లిఫ్టు ప్రాజెక్టు పై పోరాటం చేయాలని మరియు రాయలసీమ రాష్ట్రాన్ని అభివృద్ధిని కాంక్షంచాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు రాయలసీమకు ఏమి చేయలేదని అంతా కోస్తాకు, ఉత్తరాంధ్రకు తీసుకు వెళ్తున్నాడని, ఆత్మగౌరవ నినాదంతో సీమ ప్రజాప్రతినిధులు ఆ పార్టీ నుంచి బయటకు రావాలని కోరారు. పార్టీ కన్నా ప్రజలు ముఖ్యం అనే అంబేద్కర్ నినాదాన్ని అందిపుచ్చుకుని రాజ్యాంగ స్ఫూర్తితో మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ చంద్రబాబు చాలా నుంచి బయటకు రావాలంటూ డాక్టర్ కుంచం పిలుపునిచ్చారు. ఇది తాను డిమాండ్ చేస్తున్నది కాదని, ప్రజల గుండె చప్పుడుగా వారి మనోభావాలను గమనించి ఈ విధంగా పిలుపునిస్తున్నానని కూడా ఈ సందర్భంగా డాక్టర్ కుంచం వివరించారు. రాయలసీమను భస్మం చేసిన చంద్రబాబు కుళ్ళు రాజకీయాలు మానుకో అంటూ వార్నింగ్ ఇచ్చారు. గత ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పథకాన్ని ప్రారంభించింది అని,ఇప్పటికే దాదాపు 990 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారు అని, ఇది ముమ్మాటికీ ఆంధ్రప్రదేశ్ మరియు రాయలసీమ ప్రాంత ప్రజల ప్రజాధనం అని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో ప్రారంభించిన ముఖ్యంగా రాయలసీమకు ప్రాణ ప్రధాయిని వంటి రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ను ఏ లెక్కన పనులు ఆపారు? అంటూ ఆయన నిలదీశారు. దీనికి అంటే పనులు ఆపడానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదా , దీనికి అసెంబ్లీ ఆమోదం ఉన్నదా, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆమోదం ఉన్నదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో చంద్రబాబు నాయుడుతో ఏకాంతంగా మాట్లాడి పనులు ఆపివేయించానని చెప్పాడు. ఇది ముమ్మాటికి రాయలసీమ ప్రజలకు తీవ్ర అవమానం కాదా , రాయలసీమ ప్రజల్ని మోసం చేసే చీటింగ్ చేసే వంచించే హక్కు చంద్రబాబుకు ఎవరు ఇచ్చారు, ఆయనకు ఏమన్నా కూటమి ప్రభుత్వం ఈ అధికారం ఇచ్చిందా, అసలు రేవంత్ రెడ్డి చెప్పేదాకా ఇంత పెద్ద కుట్ర ఉన్నదని ఎవరికి తెలియదు అని ఆయన మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆపివేస్తే ఖర్చుపెట్టిన కోట్లాది రూపాయలు వాళ్ళ జేబులో నుంచి కడతారా, అసలు పనులను ఆపి ప్రాజెక్టును రద్దు చేసే కుట్ర ఎందుకు చేస్తున్నారు, ఇందులో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య ఉన్న లాలూచీ ఏమిటి, దీనిని బహిర్గతం చేయాలి అంటూ డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి సవాల్ చేశారు.

## వైభవంగా ముగిసిన భాగవత సప్తహ శ్రవణ యజ్ఞం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రి పురం లోని శ్రీ అవధూత బుడ్డయ్య స్వామి ఆలయంలో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న భాగవత సప్తహ శ్రవణ యజ్ఞం శనివారం వైభవంగా ముగిసింది బ్రహ్మోమూర్తంలో పారాయణం పఠనం మంత్ర పుష్పం అనంతరం మహిళ ల చే ఆలయం చుట్టు కలశ ప్రదర్శనం ఓం నమో భగవతే వాసు దేవాయ అంటూ నామస్మరణ చే సారు పండితులకు ఘన సత్కారంలతో సప్తహ పఠనం ముగిసింది. 7 రోజుల పాటు అల్పాహారం అన్నప్రసాదం తదితరం ఏర్పాటు చేసిన దాతలకు శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య భక్త సమాజం వారు ధన్య వాదాలు తెలిపారు ఈ కార్యక్రమం శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య నిర్వహనలో గ్రామస్థులు దాతల సహకారంతో విజయ వంతంగా ముగిసింది నిర్వ హకులు శ్రీ పామి శెట్టి వెంకట స్వామి పండితులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు అలాగే మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి సమావేశానికి హాజరైన భాగవత పండితులు తదితరులకు నూతన సంవత్సర క్యాలండర్లను అందజేశారు ఈ రోజు జరిగిన కార్యక్రమం లో ఆకుల బుడ్డన్న గారి ఆంజనేయులు దంపతులు అల్పాహారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

## గుప్తనిధుల కోసం దేవాలయం రాతిని తొలగించారంటూ సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు



వీరబల్లి మేజర్‌న్యూస్ : మండలంలోని మట్లి పంచాయతీలో తొగటపల్లె దగ్గర మాండవ్య నదిఒడ్డున వెలిసిన అతి పురాతన దేవాలయమైన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం దగ్గర ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు దేవుని పాదాలు శంకు, చక్రం సంబంధించిన రాతిని తొలగించారంటూ ఆ పంచాయతీ సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి స్థానిక ఎస్ఐ సుస్మిత కి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనమైన దేవాలయంలో పవిత్రం గల దేవునికి సంబంధించిన రాతిని తొలగించారంటూ తెలిపారు. గతంలో కూడా ఈ దేవాలయంలో గుప్తనిధులు కోసం తవ్వకాలుతొగారు. ఇప్పుడు కూడా గుప్తనిధుల కోసమే దేవుని కి సంబంధించిన రాతిని తొలగించారంటూ తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఆ సంఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఎస్ఐను కోరారు. ఆమె వెంటనే స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామీజీని కలిసిన శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి



బి.కొత్తకోట,మేజర్న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,గూగూటికోన,బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మపతి స్వామి తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.సాధు సంత్స్ పరివార్ ఆధ్వర్యంలో డైరీ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలతో నేను కాదు,మనం మనమందరం అనే నినాదంతో ముందుకు తీసుకురావడానికి మా ప్రయత్నం మేము అనుకున్న దానికంటే ముందుకు అడుగులు వేస్తున్నామని తొలి పలుకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ వారి చేత రాయించాలనే సంకల్పం నెర వేరింది.ఈ సందర్భంగా లక్ష్మపతి స్వామి మాట్లాడుతూ జీయర్ స్వామిజీ కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.హైందవ ధర్మ పరిరక్షణ కోసం తాము చేపడుతున్న కార్యక్రమాలను స్వామీజీకి వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.హిందూ ధర్మంపై ప్రజలలో చైతన్యం నింపాలని సూచించారు.స్వామీజీ సూచనలు,సలహాలు తనకు ఎంతో దోహదపడతాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శివరుద్ర మౌన సరస్వతి స్వామీజీ,శ్రీ బెనారస్ స్వామీజీ వారు,శ్రీ విజయ శంకర్ స్వామీజీ,శ్రీ లక్ష్మపతి స్వామీజీ,శ్రీ యోగేష్ ప్రభు మహారాజ్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.


## వై. వి. యు.. విద్యార్థి సంక్షేమ డీన్‌గా డా. లలిత

వై. వి. యు... పెండ్లిమర్రి ...మేజర్ న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షమ డీన్ గా సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. లలితను నియమించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ ఉత్తర్వులు జారీ చేశారు.. ఇదివరకు ఈ బాధ్యతలను ప్రొఫెసర్ పి. పద్మను నిర్వర్తిస్తూ వచ్చారు. తాజా నియామకం తో ఆచార్య పద్మ డాక్టర్ లలితకు బాధ్యతలు అప్పగించనున్నారు.



# నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి

### 18 కుటుంబాలకు నేరుగా చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్, ఆరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి



చిట్వేలి మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని ప్రజలకు ఓ వరమని గత ప్రభుత్వంతో పోల్చుకుంటే బాధితుల కుటుంబాల వద్దకు వెళ్లి చెక్కులు నేరుగా అందిస్తుంటే వారి కళ్ళల్లో ఆనందమే కనపడింది గత ప్రభుత్వం చేసిన విధానం బాధ్యత కుటుంబాలు గుర్తుచేసే పరిస్థితి వచ్చిందని. బాధ్యత కుటుంబాల వారి ముఖ్యమంత్రి అందించిన చెక్కులను అందజేస్తే వారి కళ్ళల్లో ఆనందం కనపడిందని. ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ కుమారుడు టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, అన్నారు. శనివారం, చిట్వేలి మండలంలోని పలు గ్రామపంచాయతీలో 18 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు చెక్కులు అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహిస్తున్న కూటమి పాలనలో ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వివిధ అనారోగ్య పరిస్థితుల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆ కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైల్వే కోడూరు నియోజకవర్గం సీఎం సహాయనిధి చెక్కులు అందించే దిశలో రెండవ స్థానాన్ని చేరుకునిందని గుర్తు చేశారు. ప్రజల పక్షన నిలబడి వారి కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తే ఆయన ప్రజలను దృష్టిలో పెట్టుకొని సహకారం అందిస్తున్నారని. ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపే కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వారు తెలియజేశారు. కష్టాలలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలన్నదే కూటమి లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఒక్కొ భరోసాగా నిలుస్తుందని. అవసరాలలో ఉన్నవారికి ప్రభుత్వం సహాయం చేరేలా ముందుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏదోటి రాజశేఖర్ నాయుడు, మాదాసు నరసింహ, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు రంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు యాదవ్, మద్దూరి మన్మధ, సురేంద్ర యాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, యానాది రాజు, కావేరి అవినాష్, పెద్దం గారి సాయి, డాక్టర్ మహేష్ రెడ్డి, ఎన్.ఆర్ లోక్నాథ్, తుమ్మ కొండ చిరంజీవి, ఆదినారాయణ, వెంకటరమణ యాదవ్, సురేష్, మహంకాళి నాగేంద్ర, పవన్ రాజు, ఎన్డీఏనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నేపథ్యంలో కోడిపందాలు మరియు గ్యాంబ్లింగ్ అలాంటి వారిపై ఉక్కుపాదం



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలో డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిరంతర పర్యవేక్షణ రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అసాంఘిక కార్యకలాపాలైన కోడిపందాలు, గ్యాంబ్లింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలను పూర్తిగా అరికట్టేందుకు పులివెందుల డీఎస్పీ మురళి ఉత్తర్వుల మేరకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ చర్యల్లో భాగంగా పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి. రమణ, లింగాల ఎస్సై, జగదీశ్వర్ రెడ్డి మరియు లింగాల పోలీస్ సిబ్బంది లింగాల మండల పరిధిలో విస్తృత నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ ఎన్.వి. రమణ మాట్లాడుతూ, లింగాల మండల ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా ప్రతి గ్రామాన్ని నిరంతరం పర్యవేక్షస్తున్నామని తెలిపారు. ఏ గ్రామంలోనైనా కోడిపందాలు లేదా గ్యాంబ్లింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు డ్రోన్ కెమెరాల్లో స్పష్టంగా కనిపిస్తాయని, ఆ లొకేషన్‌ను వెంటనే గుర్తించి అక్కడికి చేరుకుని చాకచక్యంగా నిందితులను పట్టుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. పండుగ పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్న వారితో పాటు వాటికి సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేసి, అవసరమైతే అరెస్టులు చేపడతామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి సంక్రాంతి పండుగను శాంతియుతంగా, సురక్షతంగా జరుపుకోవాలని, ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్ళే ప్రజలకు కలసపాడు ఎస్సై సుభాన్ విజ్ఞప్తి

కలసపాడు మేజర్ న్యూస్:కలసపాడు లో ఎస్సై సుభాన్ మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీల ప్రజలకు సంక్రాంతి పండగ పరిష్కరించిన సూచనలు తెలియజేయడం జరిగింది. బలమైన తాళాలు వాడండి -- ఇంటి ప్రధాన తలుపులు, వెనుక తలుపులు, బాల్కనీలకు బలమైన తాళాలు వేసి భద్రపరచండి. విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దు -- నగలు, నగదు, ముఖ్యమైన పత్రాలను బ్యాంక్ లాకర్‌లో భద్రపరచండి. ఇంటి గేట్లకు బయట తాళాలు వేయవద్దు -- లోపల తాళం వేసుకోవడం మంచిది. సిసికెమెరాలు అమర్చండి -- మీ ఇంటి ముందు ద్వారం, వెనుక ద్వారం, మరియు రెండు ప్రక్కల భాగాల్లో హై రిజల్యూషన్ కెమెరాలు అమర్చండి. ఇంటి చుట్టూ కవరేజ్ వచ్చేలా ఉండాలి. వీటిని మీ మొబైల్ ఫోన్‌కి కనెక్ట్ చేసి, మీరు ఎక్కడ ఉన్నా పర్యవేక్షంచగలగాలి. అదనంగా అలార్మ్ సిస్టమ్స్ మరియు సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం మంచిది. సేవను వినియోగించండి -- ఇల్లు ఖాళీ చేసి వెళ్ళే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కోసం నమోదు చేసుకోండి. పోలీసులు వివిధ సమయాల్లో పర్యవేక్షణ చేస్తారు --- ఇది ఉచిత పౌర సేవ.

అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండండి మీ వీధిలో లేదా ఇంటి దగ్గర పరిచయం లేని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని అనిపిస్తే వెంటనే ఫోటో తీసి డయల్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు(9121100632) సమాచారం ఇవ్వండి.

"కావలసినంత అప్రమత్తత -- సమర్ధ నిఘా" అన్నది ప్రజల భద్రతకు మూలస్తంభం.


పొరుగువారితో సమన్వయం -- మీరు లేని సమయంలో పక్కింటివారికి సమాచారం ఇవ్వండి, వారు గమనిస్తారు.

సోషల్ మీడియాలో జాగ్రత్త -- మీరు ప్రయాణంలో ఉన్న విషయం సోషల్ మీడియాలో ఫోటోలను, వీడియోలను షేర్ చేయడం దొంగలకు సంకేతంగా మారుతుంది. "ఇంట్లో ఎవరూ లేరు" అనే సంకేతాన్ని ఇవ్వడం వల్ల మీ ఇంటి భద్రత ప్రమాదంలో పడుతుంది. రాత్రివేళ ఇంటి ముందు భాగం, గ్యారేజ్, ఆవరణలన్నీ వెలుగుతో ఉండేలా చూసుకోండి. చీకటి దొంగలకి అవకాశాన్ని ఇస్తుంది. ఫ్లడ్ లైట్లు, సెన్సార్ లైట్లు అమర్చితే వాటి



స్పందన వల్ల దొంగలు భయంతో పారి పోతారు. వీలైతే వాచ్‌డాగ్స్ లేదా వాచ్మెన్ ను ఏర్పాటు చేసుకోండి. పనివారుల వివరాలు ఉంచుకోండి -- మీ ఇంట్లో పని చేసే వ్యక్తుల బయోడేటా ఫోటోలు, ఆధార్ నంబర్లు తప్పనిసరిగా సేకరించండి. మీ ఇంటిని కాపాడటానికి మీరు తీసుకునే ఒక్క చిన్న జాగ్రత్త -- ఒక పెద్ద నేరాన్ని నివారించగలదు. అందుకే పోలీసుల పిలుపు ప్రకారం, ప్రతి కడప పౌరుడు ఈ సూచనలను పాటిస్తూ భద్రతా బాధ్యతలో భాగస్వామిగా మారాలి అని కలసపాడు ఎస్ఐ సుభాన్ తెలిపారు

## సంక్రాంతి సంబరాల్లో తులసిరెడ్డి, రామగోపాల్ రెడ్డి




వేంపల్లె మేజర్న్యూస్: పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నారాయణ రెడ్డి విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో వారు పాల్గొని మరింత శోభను తీసుకువచ్చారు. విధ్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు లను తిలకించి అభినందించారు. మనుషుల మధ్య ఆప్యాయత, అనుబంధాలు పెంపుదలకు పండుగలు ప్రముఖ పాత్ర వహిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్, కాంగ్రెస్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి



పులివెందుల మేజర్ న్యూస్: జగనన్నతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధ్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంబంధించిన నూతన క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అపద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రాబోవు ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి జెడ్పిటిసి బైపిరెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు కిషోర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడి వివాహ వేడుకలకు హాజరైన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** మండలంలోని గంగనపల్లి గ్రామానికి చెందిన టీచర్ కరీముల్లా వివాహ వేడుకలు పోరుమామిళ్ల పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో కాశినాయన మండలం గంగనపల్లె గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా కుమారుడు షేక్ కరీముల్లా (ఉపాధ్యాయుడు) వివాహ వేడుకల్లో బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరై నూతన వరుడుని ఆశీర్వదించారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు పోలిరెడ్డి, పీరావల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పూట ప్రైవేటు ట్రావెల్స్ అధిక ఛార్జీల వసూలు అరికట్టాలి

### అధిక టికెట్ ధరలు వసూలు చేస్తున్న ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలి


### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకుని అధిక టికెట్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం కడప ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంద ర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, పండుగ వేళ సుదూర ప్రాంతాల నుంచి కు టుంబాల తో స్వగ్రామాలకు రావాలనుకునే ప్రజలపై ప్రైవేటు ట్రావెల్స్ యాజమా న్యాలు నిలువు దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లా నుంచి విజయవాడ, హైదరాబాద్, బెంగుళూరు, విశాఖపట్నం వంటి నగరాలకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. సాధారణ రోజుల్లో వసూలు చేసే ఛార్జీలకు భిన్నంగా, సంక్రాంతి పండుగ సందర్భంగా డబుల్‌కు మించిన ఛార్జీలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో రూ.2000 నుంచి రూ.5000 వరకు టికెట్ ధరలు చూపిస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా శాఖ అధికారులు కేవలం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడం, నామమాత్రంగా కేసులు నమోదు చేయడం కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సాధారణ రోజుల్లో ఉన్న ఛార్జీలనే పండుగ రోజులలో కూడా వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవా లని, లేకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్, నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

### అరవ శ్రీధర్, సాయి వికాస్ రెడ్డి



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వేల్ మండలం కె వి ఆర్ ఆర్ పురం కి చెందిన తాళ్లపాక వెంకటమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 21 వేల,986 విలువైన చెక్కును ముక్కావారి పల్లిలోని ముక్కా నివాసం వద్ద ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ,కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అవసరంలో ఉన్న అర్హులైన వారి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. అదే విధంగా టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య, అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక భరోసాగా నిలుస్తోంది. అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం చేరేలా ముందుంటాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పతంగుల వేడుక - కారదు ఇతరులకు ఇబ్బందికరం

### చైనా మంజా వదిలేద్దాం - కాటన్ దారంతో పతంగులు ఎగరేద్దాం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి మరో 5 రోజులలో జరుపుకోబోతున్నాం. శనివారం నుండి ఏపీలో విద్యార్థులకు పాఠశాల సెలవులు వచ్చేశాయి. ఈ నేపథ్యంలో పిల్లలు అధికంగా ఇష్టపడేది పతంగులు (గాలిపటాలు). వీటి సందడి అన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఇటీవల గాలిపటాలు ఎగుర వేసేందుకు అధికంగా చైనా మాంజాలు వాడుతున్నారు. దీని వలన పక్షులు, మూగజీవాలు, ద్విచక్ర వాహనదారులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో చైనా మాంజాపై అవగాహన కల్పిస్తూ... వాటి వాడకం తగ్గించాలని కోరుకుంటూ...

**చైనా మాంజ**

సాధారణంగా మనం వాడే దారం కాటన్‌తో తయారయ్యి ఉంటుంది. మన పనులను బట్టి దారాన్ని వాడుతూ ఉంటాం.. చివరికి ఆకాశాన్ని అంటే విధంగా ఎగరవేసే గాలిపటాల విషయంలోనూ కాటన్ తో తయారైన దారాలనే మనం వినియోగిస్తూ ఉంటాం. అయితే కొన్ని సంవత్సరాలుగా గాలిపటాలను ఎగరవేసేందుకు చైనా మాంజాను వాడటం మొదలైంది. అయితే ఈ మాంజా తయారీకి చైనీయులు పదునైన గ్లాసు ఉత్పత్తులు, ఇతర రసాయనాలు వాడుతున్న నేపథ్యంలో అవి ప్రాణాంతకంగా మారాయి. పక్షలకు, చివరికి మనుషుల ప్రాణాలు హరించే విధంగా తయారయ్యాయి. అందువల్లే చైనా మాంజాను ఎట్టి పరిస్థితిలో పతంగులు ఎగరవేయడానికి వాడకూడదని సాక్షత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ ఏదో ఒక రూపంలో చైనా మాంజా మన దేశంలోకి వస్తున్నది. ప్రమాదాలకు కారణమవుతోంది. కాగా గతంలో చైనా మాంజా వల్ల ఇరు తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం.. ఇందులో ఒక ఆర్మీ జవాన్ కూడా ఉండటం దారుణాతీ దారుణం. ప్రమాదకరమైన వస్తువులను వాడుతుంటారు.. ఆ మాంజాను వాడే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ ఘటనల్లో ప్రాణాలు కూడా పోతున్నాయి. గతంలో ఈ చైనా మాంజా పక్షల కాళ్లకు చుట్టుకుని చనిపోయాయి. అయితే దీనిపై రెడ్ క్రాస్, బ్లూ క్రాస్ వంటి సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు చైనా మాంజాను మన దేశంలో నిషేధిస్తూ తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు నిషేధం విధించినప్పటికీ ఏదో ఒక రూపంలో చైనా మాంజా మనదేశంలోకి వస్తూనే ఉంది. దీనిని కొంతమంది వ్యాపారులు అక్రమంగా విక్రయిస్తున్నారు. అయితే ఈ మాంజా వల్ల జరిగే ప్రమాదాలు తెలియని కొంతమంది యువకులు దానిని విరివిగా వాడేస్తున్నారు. ఫలితంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చైనా మాంజాతో పతంగులు ఎగర వేసే వారి చేతులకు కూడా గాయాలవుతున్నాయి. ముఖ్యంగా ఈ మాంజా తయారీలో ముడి గాజు మిశ్రమాన్ని వాడటం వల్ల అది ప్రమాదాలకు కారణమవుతున్నది.

**గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు**

చైనా మాంజాలపై నిషేధం ఉన్నప్పటికీ పలువురు గుట్టు చప్పుడు కాకుండా వీటిని అమ్ముతున్నారు. పతంగులు అమ్మే వర్తుకులతో పాటు పలువురు చైనా నుంచి ఈ మాంజాను దిగుమతి చేసుకుని దొగతనంగా అమ్ముతున్నారు. అయితే ఏవైనా ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే కొద్ది రోజులు హల్‌చల్ చేసే అధికారులు అది కాస్తా సద్దుమణగగానే ఆ విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. దీనితో యధేచ్ఛగా చైనా మాంజాల విక్రయాలు



జరుగుతున్నాయి. ఈ మాంజాలతో ఒకరి సరదా మరొకరి ప్రాణాల మీదకు వస్తుంది.

**వాహనదారులు తస్మాత్ జాగ్రత్త**

చైనా మాంజాల వల్ల అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పతంగులు తెగిపోవడంతో సంబంధిత మాంజా రోడ్లపై వేలాడుతుంటుంది. దీన్ని గమనించకండా వాహనదారులు వెళ్లి నపుడు అ మాంజా నేరుగా వాహనదారుడి మెడకు చుట్టుకుని ప్రమాదాలకు కారణమవుతుంది. ద్విచక్ర వాహనాల ముందు చిన్నారులను కూర్చోబెడుతుంటారు. ఇది మారీ ప్రమాదం. సంక్రాంతి సమీపిస్తుండడంతో పిల్లలు, పెద్దలు పోటాపోటీగా గాలిపటాలను ఎగురవేస్తుంటారు. దీనితో తెగిపోయిన మాంజా భవనాల మధ్య వేలాడుతుంటుంది. దీనిని గమనించకుండా వాహనదారులు వెళుతుండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అందువల్ల ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు మెడకు ఖర్చీఫ్ కట్టుకుని, తలపై హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు. పతంగులు ఎగురవేసేందుకు సీసం పౌడర్‌తో తయారు చేసిన మాంజాను వాడుతుంటారు. దీనివల్ల గతంలో అనేక ప్రమాదాలు సంభవించాయి. ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) దేశవ్యాప్తంగా మాంజాలపై నిషేధాన్ని విధించింది. మాంజాల వల్ల పర్యావరణానికి కూడా ముప్పు వాటిల్లుతుండడంతో గాజుసీసం పౌడర్‌తో తయారు చేసే చైనా మాంజా, కాటన్ మాంజా, నైలన్ మాంజాలను ఎన్‌జీటీ నిషేధించింది. చైనా మాంజాలపై నిషేధం ఉన్నప్పటికీ పలువురు దాన్ని వాడుతున్నారు. ఈ మాంజా చాలా పదునుగా ఉండడం వల్ల మెడలకు, ముఖాలకు తగిలితే తీవ్ర గాయాలు చేసి ప్రాణాలు తీస్తుంది. వీటి వల్ల పక్షులు వీటికి చిక్కుకుని తీవ్రంగా గాయపడి చనిపోతాయి. చైనీస్ మాంజా అంటే నైలాన్, సింథటిక్, గాజు పూత పూసిన దారం. వీటిపై దేశవ్యాప్తంగా నిషేధం ఉంది. దీనిని ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కనుక పతంగులను కాటన్ దారలతోనే ఎగురవేయాలి. అలాగే అధికారులు మాంజా తయారీ కేంద్రాలు, ప్రదేశాలను తనిఖీ చేసి మాంజాను తయారు చేయకుండా చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మాం జాలు అమ్మే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మాంజాను ఉపయోగించడం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# వైయస్ అభిషేక్ రెడ్డికి ఘన నివాళులు

### వైయస్సార్సీపి పార్టీకి తీరని లోటు - నివాళులర్పించిన వైయస్ భారతి రెడ్డి వైఎస్ కుటుంబ సభ్యులు

పులివెందుల మేజర్ న్యూస్: పారిశ్రామికవేత్త వైయస్ ప్రకాష్ రెడ్డి మనవడు తొండూరు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వైయస్ మదన్ మోహన్ రెడ్డి కుమారుడు వైయస్ అభిషేక్ రెడ్డి ఒకటవ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని అంబకపల్లె రోడ్డు లో ఉన్న వైయస్ ప్రకాష్ రెడ్డి నివాసంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి తో పాటు ఆమె సోదరుడు ఈసీ దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైఎస్ అభిషేక్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చిన్న వయసులోనే రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కోసం ఎనలేని కృషి చేశారన్నారు. తక్కువ కాలంలోనే పార్టీ కోసం అనేక సేవలు అందించి అందరి గుండెల్లో గొప్ప వ్యక్తిగా వైఎస్ అభిషేక్ రెడ్డి నిలిచిపోయారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు లాంటిది అన్నారు. అనంతరం వైఎస్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సీఎస్ఐ చర్చి ఫాదర్ బాబు మృత్యుంజయరావు మనీలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైయస్ అభిషేక్ రెడ్డికి పరలోకంలో ఉన్న శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. వైయస్ అభిషేక్ రెడ్డి జీవితం పై పుస్తక ఆవిష్కరణ వైయస్ అభిషేక్ రెడ్డి పుట్టినప్పుడు నుంచి మృతి చెందిన వరకు ఆయన జ్ఞాపకాలను ఆయన వైద్య విభాగంలో చేసిన సేవలను రాజకీయ రంగంలో చేసిన సేవలను గుర్తించి వైయస్ ప్రకాష్ రెడ్డి ఒక పుస్తకాన్ని రూపొందించాడు ప్రత్యేక ప్రార్థనలో వైఎస్ ప్రకాష్ రెడ్డి. వైయస్ ప్రతాప్ రెడ్డి. ఫాదర్స్ చేతుల



మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రకాశ్ రెడ్డి సతీమణి పద్మావతి కోడలు మాధవి. వైయస్ మదన్ మోహన్ రెడ్డి ఆయన సతి మని మాధవి లత కోడలు సౌఖ్య మనవరాలు అక్షర ఆకర్ష రెండవ కోడలు కృష్ణ చైతన్య. వైయస్ ప్రకాశ్ రెడ్డి కుమార్తె మంజుల అల్లుడు సర్వోత్తమ్ రెడ్డి మనవడు అర్జున్ రెడ్డిలు. వైయస్ జోసఫ్ రెడ్డి వైయస్ వెంకటరెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి వైఎస్ ప్రమీలమ్మ పులివెందుల వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి దుష్యంత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి. సందీప్ రెడ్డి జ్యోతి శ్రీహిత రెడ్డి. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిన్నప్ప సర్వోత్తమ్ రెడ్డి రసూల్ తో పాటు కౌన్సిలర్ కిషోర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని వైఎస్ అభిషేక్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.